# పేద,మధ్యతరగతి వర్గాలకు సూపర్ గిఫ్ట్ ఇచ్చిన ఎన్డీఏ ప్రభుత్వం

## రాష్ట్ర బీసీ సంక్షేమ శాఖ మంత్రి సవిత

- ప్రతి కుటుంబానికి రూ.15వేలు వరకు ఆదా
- వ్యాపారులకు అమ్మకాల పెరుగుదల
- జీఎస్టీ సంస్కరణ ఫలాలు ప్రతి కుటుంబానికి అందాలి
- సూపర్ జీఎస్టీ- సూపర్ సేవింగ్స్ పై జిల్లాలో అవగాహన కార్యక్రమాలు
- జిల్లా కలెక్టర్ ఏ శ్యాంప్రసాద్





**గోరంట్ల- ఎల్లో సింగం**
పేద, మధ్యతరగతి వర్గాలకు సూపర్ గిఫ్ట్ ఇచ్చిన ఎన్డీఏ ప్రభుత్వం, ప్రతి కుటుంబానికి రూ.15వేలు వరకు ఆదా అవుతుందని రాష్ట్ర చేనేత జౌళి, బీసీ సంక్షేమ శాఖ మంత్రివర్యులు ఎస్. సవితమ్మ అన్నారు. గోరంట్ల మండల కేంద్రం లోని సామాజిక ఆరోగ్య కేంద్రం నందు సూపర్ జీఎస్టీ సూపర్ సేవింగ్స్ పై అవగాహన కార్యక్రమం జరిగింది.ఈ సందర్భంగా రాష్ట్ర చేనేత జౌళి, బీసీ సంక్షేమ శాఖ మంత్రివర్యులు ఎస్. సవితమ్మ మాట్లాడుతూ భారతదేశం అందరిలో అగ్రగామిగా ఉండాలని, భారతదేశం అన్నిట్లో ముందుండాలని కోరుకున్న మన దేశ ప్రధానమంత్రి బడుగు బలహీన వర్గాల ప్రజలు అందరూ అన్ని రంగాల్లో ముందుండాలని గొప్ప నిర్ణయంతో సూపర్ జీఎస్టీ సూపర్ సేవింగ్స్ అనే కార్యక్రమాన్ని ప్రవేశ పెట్టడం జరిగిందన్నారు. సూపర్ జీఎస్టీ సూపర్ సేవింగ్స్ కార్యక్రమం వల్ల రాష్ట్రానికి రూ.8 వేల కోట్ల భారం పడుతుందని అన్నారు. సూపర్ సిక్స్ సూపర్ హిట్ కార్యక్రమంలో అన్ని ఏర్పాటు చేయడం జరిగిందని అన్నారు. జీఎస్టీ ద్వారా స్వర్ణాంధ్రప్రదేశ్ కు నాంది అని అన్నారు. ప్రతి ఉత్పత్తిలోనూ పేద ప్రజలకు ఆదావుతున్నదని అన్నారు. ఔషధ మందులపై, ప్రాణాంతక మందులపై జీఎస్టీ ద్వారా ఎంతో ఆదా అవుతుందని ప్రజలు వినియోగించుకోవాలని అన్నారు. సూపర్ జీఎస్టీ సూపర్ సేవింగ్స్ ద్వారా లబ్ధి పొందాలని అన్నారు..ఈ కార్యక్రమంలో వైద్యులు వైద్యాధికారులు, తాసిల్దార్ మారుతి ప్రసాద్ అధికారులు తదితరులు పాల్గొన్నారు

# మలేరియా నివారణకు చర్యలు చేపట్టాలి

## జిల్లా కలెక్టర్ డా. ఎన్.ప్రభాకర రెడ్డి

**పార్వతీపురం ఎల్లో సింగం ప్రతినిధి:**
జిల్లాలో మలేరియా నివారణకు ప్రత్యేక చర్యలు చేపట్టాలని జిల్లా కలెక్టర్ డా. ఎన్.ప్రభాకర రెడ్డి సంబంధిత అధికారులను ఆదేశించారు. జిల్లాలో మలేరియా వ్యాప్తి చెందకుండా ఉండేందుకు తీసుకోవలసిన చర్యలపై కలెక్టర్ కార్యాలయ సమావేశ మందిరంలో స్పెషలిస్టులు, సంబంధిత అధికారులతో కలెక్టర్ సమీక్షా సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రస్తుతం సీజనల్ వ్యాధులు ప్రబలే అవకాశం ఉన్నందున అందరూ తగు జాగ్రత్తలు పాటిస్తూ, అప్రమతంగా ఉండేలా అవగాహన కల్పించాలని అధికారులను ఆదేశించారు. మలేరియా ఉన్న గ్రామాలను గుర్తించి ముందస్తు చర్యలు తీసుకోవాలని అన్నారు. దోమలు గుడ్లు పెట్టకుండా, ఇంటి చుట్టూ నిలిచిపోయిన నీటిని ఎప్పటికప్పుడు తొలగించాలని సూచిస్తూ, దీనిపై ప్రజలకు అవగాహన కల్పించాలని చెప్పారు. అలాగే దోమలు వ్యాప్తి చెందకుండా యాంటీ లార్వాను చేయించాలని అన్నారు. సాధ్యమైనంత వరకు రాత్రి పూట దోమతెరలు వినియోగించుకునేలా సూచించాలని, అనుమానంగా ఉన్న వారిని గుర్తించి రక్త పరీక్షలు జరిపి, నిర్ధారణ అయితే మందులు అందించాలని తెలిపారు. ఈ సమావేశంలో జాయింట్ కలెక్టర్



సి.యశ్వంత్ కుమార్ రెడ్డి, జిల్లా రెవిన్యూ అధికారి కె.హేమలత, ఏపీఓ ఏ.మురళీధర్, జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి డా. ఎస్.భాస్కర రావు, జిల్లా సాంఘిక సంక్షేమ శాఖాధికారి ఎం.శ్యామల, జిల్లా మలేరియా అధికారి వై.మణి, జిల్లా విద్యాశాఖాధికారి బి. రాజ్ కుమార్, బీసీ సంక్షేమ అధికారి ఇ.అప్పన్న, జిల్లా గిరిజన సంక్షేమ అధికారి ఆర్.కృష్ణవేణి, ఇతర అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# రుయా ఆస్పత్రిలో తొలగించిన కార్మికులను విధుల్లోకి తీసుకోవాలి.!

## రుయా సూపరింటెండెంట్ కు సీఐటీయూ నేతలు వినతి.!!

**తిరుపతి (ఎల్లో సింగం)**
ఇరవై ఏళ్ల నుండి రుయా ఆసుపత్రిలో పారిశుద్ధ్య కార్మికులగా పనిచేస్తున్న దాదాపు యాభై మందిని కొత్తగా టెండర్ దక్కించుకున్న పద్మావతి కంపెనీ యాజమాన్యం భాస్కర్ నాయుడు తొలగించడంఅన్యాయమని, తొలగించిన కార్మికులను విధులలోకి తీసుకోవాలని కోరుతూ నేడు రుయా



ఆసుపత్రి సూపరింటెండెంట్ కు సిఐటియు నేతలు వినతి పత్రం సమర్పించారు.ఈ సందర్భంగా రుయా కాంట్రాక్ట్ వర్కర్స్ యూనియన్ గౌరవాధ్యక్షులు కె .వేణుగోపాల్, సిఐటియు నగర అధ్యక్ష ,కార్యదర్శులు పి బుజ్జి,ఎన్.మాధవ్ లు మాట్లాడుతూ పద్మావతి కంపెనీ కాంట్రాక్ట్ తీసుకుని కేవలం వారం రోజులు మాత్రమే అయిందని, కార్మికులు గత 20 ఏళ్ల నుండి రుయా ఆసుపత్రిలో పనిచేస్తున్నారని అన్నారు. ఏళ్ల తరబడి పనిచేస్తున్న కార్మికులను చెప్పా పెట్టకుండా 50 ఏళ్లు దాటిందనే సాకుతో తొలగించడం చట్ట వ్యతిరేకమని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగులు రిటైర్మెంట్ వయసు 62 సంవత్సరాలు ఉంటే మరి రాష్ట్రంలోని కాంట్రాక్ట్ వర్కర్స్ వయసు 50 సంవత్సరాలు దాటితే పని చేయకూడదు అనే విధానాన్ని పద్మావతి కంపెనీ భాస్కర్ నాయుడు ఏమైనా కొత్తగా రూపొందించాడా అని వారు ప్రశ్నించారు. దాదాపు 20 ఏళ్ల నుంచి పని చేస్తున్నటువంటి వారికి ఒక్కొక్కరు గతంలో కార్మికులు తక్కువగా ఉన్న సందర్భంలో ఒక్కో కార్మికుడు 12 వార్డుల వరకు పనిచేసేటువంటి సామర్థ్యం గల కార్మికులను హఠాత్తుగా తొలగించి వీధులు పాలు చేయడం సరైనది కాదని, తక్షణం ఈ నిర్ణయాన్ని వెనక్కి తీసుకుని తొలగించినటువంటి 50 మంది కార్మికులను విధుల్లోకి తీసుకోవాలని సిఐటియు డిమాండ్ చేస్తుందని అన్నారు. విధుల్లోకి తీసుకొని పక్షంలో పెద్ద ఎత్తున ఆందోళనకు పూనుకోవాల్సి వస్తుందని పేర్కొన్నారు.నెలకు నాలుగు వారంతపు సెలవులు ఇవ్వాల్సి వుండగా మూడు రోజులు మాత్రమే వారంతపు సెలవులు అమలుచేస్తామని చెప్పడం సరైంది కాదన్నారు.అనంతరం రుయా ఆసుపత్రి సూపరింటెండెంట్ మాట్లాడుతూ కార్మికుల పట్ల మాకేమి వ్యతిరేకతలేదని, మేము తొలగించిన కార్మికులను కొనసాగించడానికి కాంట్రాక్టర్ కు చెప్పి కొనసాగించడం కోసం ప్రయత్నం చేస్తామని హామీ ఇవ్వడం జరిగింది. కే వేణుగోపాల్ సిఐటియు

# కపిల తీర్థం భూమిపై అక్రమ లీజును రద్దు చేయాలి

## సీఎం చంద్రబాబుకు లేఖ

**తిరుపతి (ఎల్లో సింగం)**
తిరుపతి నగరంలోని కపిలతీర్థం నంది సర్కిల్ వద్ద ఉన్న మున్సిపల్ భూమిని గత ప్రభుత్వ హయాంలో ప్రశ్నార్థక పరిస్థితుల్లో ప్రైవేట్ వ్యక్తులకు 99 సంవత్సరాల లీజుపై హొటల్ నిర్మాణానికి మంజూరు చేసిన వ్యవహారం మళ్లీ ప్రాధాన్యత పొందింది.ఈ అంశంపై 2024 జూలైలోనే ముఖ్యమంత్రి నారా



చంద్రబాబు నాయుడు దృష్టికి తీసుకెళ్లినట్లు టీడీపీ రాష్ట్ర అధికార ప్రతినిధి డా.కోడూరు బాలసుబ్రమణ్యం తెలిపారు. తాజాగా మళ్లీ శుక్రవారం సీఎం చంద్రబాబు నాయుడుకి లేఖ రాసి,అక్రమ లీజును రద్దు చేసి, ఆ స్థలాన్ని ప్రజా ప్రయోజనాల కోసం తిరిగి వినియోగించాలనీ విజ్ఞప్తి చేసినట్లు తెలిపారు.
ఎన్టీ రామారావు సంక్షేమ దృక్పథాన్ని కొనసాగిస్తూ, పేదలు,యాత్రికులకు సరసమైన పరిశుభ్రమైన ఆహారం అందించేందుకు "ఎన్టీఆర్ అన్నా క్యాంటీన్"ను ఏర్పాటు చేయాలని ఆయన కోరారు. ప్రజల్లో ఈ అంశంపై విస్తృత మద్దతు ఉన్నప్పటికీ ఇప్పటివరకు ఎటువంటి చర్యలు తీసుకోలేదని ఆయన అన్నారు.ప్రస్తుతం ఆ హొటల్ వైఎస్సార్సీపీ అనుబంధ వ్యక్తుల నియంత్రణలో నడుస్తోందని, ఈ అక్రమ లీజులో పాల్గొన్న అధికారులు, రాజకీయ నాయకులపై విజిలెన్స్ విచారణ జరిపి బాధ్యులపై చర్యలు తీసుకోవాలని ఆయన డిమాండ్ చేశారు.అలాగే ఇటీవల సోషల్ మీడియాలో తనపై తప్పుడు ఆరోపణలు, నిరాధార పుకార్లు ప్రచారం చేస్తున్నవారిపై పరువు నష్టం దావా వేస్తానని, ఇప్పటికే తిరుపతి ఎస్పీకి ఫిర్యాదు చేసినట్లు తెలిపారు. త్వరలోనే అసత్య ప్రచారం చేస్తున్న వారిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని ఆయన స్పష్టం చేశారు.

# 104 జిల్లా మేనేజర్ ఆకస్మిక తనిఖీ

**సీతంపేట అక్టోబర్ 9(ఎల్లో సింగం)**
సీతంపేట మండలంలో104 వాహనం వైద్యసేవలు ప్రతి ఒక్కరూ వినియోగించుకోవాలని జిల్లా మేనేజర్ ఎస్. కృష్ణ స్పష్టం చేశారు.గురువారం కుసిమి పి. హెచ్ సి లో ఉన్న 104 వాహనంలో ఎక్విప్మెంట్ ను



ఆకస్మిక తనిఖీ చేసిఅక్కడ రోగులకు అందుతున్న వైద్య సేవలపైఅడిగి తెలుసుకున్నారు. వాహనంలో అన్నిరికార్డులు, మందుల లభ్యతను పరిశీలించారు.వాహనాన్ని తనీఖీ చేసి, పరిస్థితిని పరిశీలించివాటి వివరాలను అడిగి తెలుసుకున్నారు.ప్రజలకు ఇంకా మెరుగైన వైద్య సేవలుఅందించాలని ఎటువంటి మందులు కొరతలేకుండా చూసుకోవాలని అలాగే వాహనాలకండిషన్ ను ఎప్పటికప్పుడు పరిశీలించిఏదయినా మేజర్ ప్రాబ్లమ్స్ ఉంటే తన దృష్టికితీసుకుని రావాలని సిబ్బందిని కోరారు.


# రాష్ట్ర అభివృద్ధికి జగన్ వ్యతిరేకి

## స్వార్థ రాజకీయం కోసం రాష్ట్ర ప్రజలను, రాష్ట్రాన్ని తాకట్టు పెట్టిన ఘనుడు జగన్

**- డాక్టర్ అవ్వాలనే పేద విద్యార్థుల కలలకు జగన్ అడ్డుగా నిలుస్తున్నాడు**

**- ప్రభుత్వ మెడికల్ కాలేజీల్లో ప్రైవేట్ కోటాకు 50శాతం సీట్లు కేటాయిస్తూ నిర్ణయం తీసుకుంది జగన్ ప్రభుత్వం కాదా?**

**- ప్రభుత్వ మెడికల్ కాలేజీల నిర్మాణాలకు రాష్ట్ర ప్రభుత్వ నిధులు రూపాయి కూడా జగన్ ప్రభుత్వం ఎందుకు ఖర్చుపెట్టలేదని ప్రశ్నించిన మంత్రి అచ్చెన్నాయుడు**



అమరావతి, ఎల్లో సింగం

పులివెందుల ఎమ్మెల్యే జగన్‌మోహన్ రెడ్డి ప్రజాసంపదను దోచుకున్న దోపిడీ పాలనకు ప్రతిరూపమని వ్యవసాయ శాఖ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు ఓ ప్రకటనలో మండిపడ్డారు. ప్రజల సంక్షేమం కంటే వ్యక్తిగత లాభాలు, కుటుంబ ప్రయోజనాలకే ప్రాధాన్యం ఇచ్చిన జగన్ పాలనను ప్రజలు మరచిపోలేరన్నారు. జగన్ రెడ్డి రాష్ట్ర అభివృద్ధికి వ్యతిరేకి. తన స్వార్థ రాజకీయాల కోసం రాష్ట్ర ప్రజలను తాకట్టు పెట్టిన ఘనుడు. పేద విద్యార్థుల కలలు నిజం కాకుండా అడ్డుకట్ట వేస్తున్నాడు. కానీ, ఈసారి ప్రజలు మోసపోరు నిజం వెలుగులోకి వచ్చింది  అని మంత్రి అచ్చెన్నాయుడు స్పష్టం చేశారు. కూటమి ప్రభుత్వం ప్రజల ఆరోగ్య సేవలను మరింత మెరుగుపర్చేందుకు, వైద్య విద్యా అవకాశాలను విస్తరించేందుకు పీపీపీ (Public-Private Partnership) విధానంలో మెడికల్ కాలేజీలను స్థాపించేందుకు ముందుకు వస్తోందని తెలిపారు. ఈ పీపీపీ విధానం ప్రజలకు మేలు చేసే, వైద్య రంగం అభివృద్ధికి దోహదం చేసే మంచి ఆలోచన అని అన్నారు. అయితే, ప్రజల ఆరోగ్యానికి మేలు చేసే ఈ విధానాన్ని కూడా జగన్ వ్యతిరేకించడం విచారకరమని మంత్రి విమర్శించారు. ప్రజలకు మేలు చేసే ఏ కార్యక్రమానికైనా జగన్ వ్యతిరేకిస్తారు. పీపీపీ మోడల్ అనేది ప్రపంచవ్యాప్తంగా విజయవంతమైన నమూనా. ప్రభుత్వ నిధులతో పాటు ప్రైవేట్ పెట్టుబడులు కూడా వస్తే ప్రజలకు మెరుగైన వైద్య సదుపాయాలు లభిస్తాయి అని చెప్పారు.  జగన్ మోహన్ రెడ్డి నర్సీపట్నం పర్యటన పూర్తిగా ఒక రాజకీయ నాటకం అని, ప్రజలను తప్పుదారి పట్టించే ప్రయత్నమని మంత్రి అచ్చెన్నాయుడు తీవ్రంగా మండిపడ్డారు. జగన్ రెడ్డి పర్యటనల్లో ప్రజల సమస్యలకు పరిష్కారం ఉండదు, డ్రామా మాత్రమే ఉంటుంది. ఒకపక్క జగన్ నర్సీపట్నం వస్తుంటే .. మరోపక్క వైసీపీ పార్టీ నేతలు ఆ పార్టీని వీడుతున్నారని అన్నారు. వైసిపి మాజీ చైర్పర్సన్ ,వైస్ చైర్మన్ తో సహా మరో 1000 మంది వైసీపీ పార్టీ వారు తెదేపాలో చేరారని తెలిపారు. జగన్ పాలనలో మెడికల్ కాలేజీల పేరుతో కోట్ల రూపాయలు వృథా అయ్యాయి. కాని, ఫలితం మాత్రం శూన్యం. ఇకనైనా జగన్ మేల్కొని, ప్రజల ప్రయోజనాలను అర్థం చేసుకోవాలి అని అన్నారు. ప్రస్తుత కూటమి ప్రభుత్వం ప్రజల ఆరోగ్యం, విద్య, సంక్షేమం కోసం ప్రతి అడుగూ ఆలోచనాత్మకంగా వేస్తోందని మంత్రి తెలిపారు. పీపీపీ విధానం ద్వారా గ్రామీణ ప్రాంతాల్లోనూ అధునాతన వైద్య సేవలు అందించాలనే సంకల్పంతో ప్రభుత్వం ముందుకు సాగుతోందని పేర్కొన్నారు. మెడికల్ కాలేజీల నిర్మాణాల విషయంలో జగన్ రెడ్డి చేస్తున్న అబద్ధాలు, ప్రజలను తప్పుదారి పట్టించే ప్రయత్నాలను ఒక్కొక్కటిగా బట్టబయలు చేశారు. గంగవరం పోర్టును ప్రైవేటుకు అమ్మేసింది జగన్ ప్రభుత్వం కాదా? విశాఖ స్టీలు భూముల్ని ప్రైవేటుకు అమ్మేయమని చెప్పింది జగన్ కాదా? జగన్ విధ్వంస పాలన వల్ల కూటమి ప్రభుత్వం నిధుల కొరత ఎదుర్కుంటుంది వాస్తవం కాదా? ఉన్న కొద్దిపాటి నిధులు మెడికల్ కాలేజీలకు ఖర్చు చేస్తే సంక్షేమ పథకాలకు కోతలు పడవా? ఉద్యోగులకు జీతాలు చెల్లించని స్థితి రాదా? రోడ్లు వేయలేని స్థితి రాదా? ఇలా దెబ్బతీయాలనే కదా జగన్ కుట్ర చేస్తున్నాడని మంత్రి మండిపడ్డారు.

50 శాతం మెడికల్ సీట్లు ప్రైవేటు వారికి కేటాయించింది జగన్ ప్రభుత్వం కాదా అని మంత్రి ప్రశ్నించారు. ప్రజల కోసం మేలు చేసే పీపీపీ విధానాన్ని విమర్శించేది జగన్‌కు తగదు. పీపీపీ విధానంలో ప్రభుత్వ కోటాలో 110 సీట్లు అదనంగా వస్తాయి, అదే కాకుండా మరో 110 సీట్లు ప్రైవేట్ కోటాలో కూడా పెరిగి మొత్తం 220 సీట్లు విద్యార్థులకు లభిస్తాయి ఇది వాస్తవం అని స్పష్టం చేశారు. జగన్ ప్రభుత్వం విడుదల చేసిన జీ.ఓ. నెం. 107, 108, 133 ప్రకారం ప్రభుత్వ మెడికల్ కాలేజీల్లో 50 శాతం సీట్లు ప్రైవేటు కోటాకు కేటాయించారని గుర్తుచేశారు. ప్రభుత్వ మెడికల్ కాలేజీల నిర్మాణాలకు జగన్ ప్రభుత్వం ప్రభుత్వ ధనాన్ని ఒక్క రూపాయి కూడా ఖర్చుపెట్టలేదు. రూ.1550 కోట్లు ఖర్చయినవన్నీ కేంద్ర ప్రభుత్వ నిధులే. నాలుగేళ్లలో నిర్మాణాలు పూర్తి చేసింది కేవలం 18 శాతం మాత్రమే ఇదే జగన్ పాలనా సామర్థ్యం అని మంత్రి అచ్చెన్నాయుడు మండిపడ్డారు. మెడికల్ కాలేజీల నిర్మాణాలు ఇలా ఏళ్లు గడిస్తే 1750 మెడికల్ సీట్లు మురిగిపోయే ప్రమాదం లేదా? అలాగే పీజీ సీట్లు కూడా కోల్పోయే ప్రమాదం ఉన్న విషయం వాస్తవం కాదా? అని జగన్ ను ప్రశ్నించారు. జగన్ పాలనలో ఆక్సిజన్ లేక చనిపోయిన రోగులు, ఎలుకలు కొరిన శిశువులు, మందులు లేని ఆసుపత్రులు ఇవన్నీ జగన్ నిర్లక్ష్య పాలనకు ప్రతిబింబం. ఇంత దారుణం వైద్య చరిత్రలో ఎప్పుడూ జరగలేదు. ప్రజల ప్రాణాలతో రాజకీయాలు చేసే జగన్ కు ఈ రాష్ట్రంలో స్థానం లేదు అని మండిపడ్డారు. జగన్ రాజకీయం అంటే ప్రాజెక్టులు ఆపడం, లూటీ చేయడం, అబద్ధాలు చెప్పడం. చంద్రబాబు విజన్ వల్ల వైద్యుల కొరత లేదు జగన్ మిషన్ వల్లే భవిష్యత్తు ప్రమాదంలో ఉంది. పీపీపీ మోడల్ అంటే ప్రగతి %-% వైసీపీ అబద్ధాల మోడల్ అంటే ప్రళయం అని అచ్చెన్నాయుడు దుయ్యబట్టారు. పీపీపీ విధానం పేద విద్యార్థులకు మేలు చేసే విధానం అని, కర్నాటకలో 12 మెడికల్ కాలేజీలు పీపీపీ విధానంలోనే నిర్మిస్తున్నారని తెలిపారు. గతంలో సీఎంగా చంద్రబాబు ఉన్నప్పుడు జేగురుపాడు విద్యుత్ ప్లాంట్‌ను పీపీపీ విధానంలో నిర్మించారు అది నేడు ప్రభుత్వ పరమైందని గుర్తుచేశారు. అదే విజన్, అదే ఆలోచనతో ఇప్పుడు కూటమి ప్రభుత్వం ముందుకు వెళ్తోందని వివరించారు.

---

# రైతు సంక్షేమమే ప్రభుత్వ లక్ష్యం: మంత్రి దుర్గేష్

**-సింగవరం పొలాల్లో మంత్రి ప్రత్యక్ష సందర్శన**

**-వరి కోత, ధాన్యం తూర్పార పనులపై పరిశీలన**

**-రైతుల అభిప్రాయాలు, సమస్యలపై స్పందన**

**-సకాలంలో కొనుగోలు, బకాయిల చెల్లింపుపై రైతుల సంతృప్తి**

**-"రైతు పక్షపాతి చంద్రబాబు" అని కొనియాడిన మంత్రి**

**-"పొలాల్లోకి వచ్చి కలవడం గౌరవం" - రైతుల హర్షధ్వానాలు**








నిడదవోలు ఎల్లో సింగం

లాభసాటి వ్యవసాయం, రైతుల సంక్షేమమే కూటమి ప్రభుత్వ ధ్యేయమని మంత్రి కందుల దుర్గేష్ అన్నారు. గురువారం నిడదవోలు నియోజకవర్గంలోని సింగవరం గ్రామంలో పర్యటించిన మంత్రి కందుల దుర్గేష్ వ్యవసాయ క్షేత్రాలను స్వయంగా సందర్శించారు. వరి పంట కోత, నూర్పిడి, ధాన్యం తూర్పార పనులు పరిశీలించారు. యంత్రంలో వరి పనలు వేయడానికి, నూర్చిన తరువాత చెత్తను కుప్ప పెట్టడానికి, ధాన్యాన్ని గోనె సంచుల్లోకి నింపడానికి రైతులు అవలంభిస్తున్న విధానాలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా రైతులతో ముచ్చటించారు. రైతుల సమస్యలపై, పంట దిగుబడిపై ఆరా తీశారు.  కూటమి ప్రభుత్వ పనితీరు, రైతు సేవా కేంద్రాల పనితీరు, రైతుల సమస్యల విషయంలో అధికారుల స్పందనపై అన్నదాతల అభిప్రాయం తీసుకున్నారు. అన్నదాత సుఖీభవ- పీఎం కిసాన్ యోజన తొలి విడత ఆర్థిక సాయం, సకాలంలో ధాన్యం సేకరణ, డబ్బులు జమ చేయడం, గత ప్రభుత్వ ధాన్యం బకాయిలు విడుదలపై రైతులు సంతృప్తి వ్యక్తం చేశారు.  రబీలో ధాన్యం సేకరణకు తీసుకుంటున్న చర్యలను తెలిపారు. రైతన్న ఆరుగాలం శ్రమించి పండించిన పంటను సకాలంలో సేకరించి డబ్బులు జమ చేస్తామని హామీ ఇచ్చారు.సీఎం చంద్రబాబునాయుడు రైతు పక్షపాతి అని రైతులకు తెలిపి కూటమి ప్రభుత్వం రైతు సంక్షేమం కోసం అమలు చేస్తున్న పథకాలను, విధానాలను

# ప్రపంచ వేదికపై భారత ప్రజాస్వామ్య వైభవాన్ని చాటిచెప్పిన స్పీకర్ అయ్యన్నపాత్రుడు




బ్రిడ్జ్‌టౌన్, బార్బడోస్:ఎల్లో సింగం

భారత ప్రజాస్వామ్య వ్యవస్థ అత్యంత పటిష్టమైనదని, ప్రజలే ఇక్కడ సార్వభౌములనిఆంధ్రప్రదేశ్‌శాసనసభాపతి గౌరవ శ్రీ చింతకాయల అయ్యన్నపాత్రుడు గారు అన్నారు. బార్బడోస్‌లోని బ్రిడ్జ్‌టౌన్‌లో జరుగుతున్న 68వ కామన్వెల్త్ పార్లమెంటరీ సదస్సులో భాగంగా గురువారం జరిగిన "పార్లమెంటరీ స్క్రుటినీ ఫర్ ఇంప్రూవ్డ్ డెమోక్రసీ" అనే అంశంపై ఆయన కీలక ప్రసంగం చేశారు.

?ఈ సందర్భంగా స్పీకర్ అయ్యన్నపాత్రుడు గారు మాట్లాడుతూ, 75 సంవత్సరాలుగా భారతదేశం ఒక గణతంత్ర రాజ్యంగా విజయవంతంగా కొనసాగడంలో పార్లమెంట్, రాష్ట్ర శాసనసభల పాత్ర ఎంతో కీలకమని అన్నారు. "ప్రజల చేత, ప్రజల కొరకు, ప్రజలే పాలకులు" అనే స్ఫూర్తితో రూపొందించబడిన భారత రాజ్యాంగమే మన ప్రజాస్వామ్యానికి పునాది అని ఆయన పేర్కొన్నారు.?భారత ఎన్నికల వ్యవస్థ గొప్పతనాన్ని వివరిస్తూ, "దేశంలో జరిగిన 18వ లోక్‌సభ ఎన్నికల్లో సుమారు 97 కోట్ల మంది ఓటర్లు తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు. గత 18 సార్వత్రిక ఎన్నికలలో దేశ ప్రజలు 8 సార్లు ప్రభుత్వాలను శాంతియుతంగా మార్చారు. ఇది భారత ఓటరుకున్న శక్తికి, ప్రజాస్వామ్య వ్యవస్థపై వారికున్న నమ్మకానికి నిదర్శనం," అని స్పీకర్ అన్నారు.భారత రాజ్యాంగం ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా మార్పులకు లోనవుతూ, వందకు పైగా సవరణలతో మరింత పరిణతి చెందిందని తెలిపారు. శాసన, కార్యనిర్వాహక, న్యాయ వ్యవస్థలు తమ పరిధిలో పనిచేస్తూ రాజ్యాంగ ఆధిక్యతను గౌరవిస్తాయని, ప్రజలే నిజమైన యజమానులని స్పష్టం చేశారు.

?తన ప్రసంగంలో దివంగత నేత శ్రీ నందమూరి తారక రామారావు చెప్పిన "ప్రజలే దేవుళ్లు, సమాజమే దేవాలయం" అనే మాటలను, మహాత్మా గాంధీ చెప్పిన ప్రజాస్వామ్య సూక్తులను స్పీకర్ ఉటంకించారు. ప్రజాప్రతినిధులు తమ ఆస్తులు, అప్పులను స్వచ్ఛందంగా ప్రకటించే పద్ధతిని తప్పనిసరి చేయాలని ఆయన సూచించారు. ఈ సదస్సులో వివిధ దేశాల ప్రతినిధులు, స్పీకర్లు పాల్గొన్నారు.

## అంబేద్కర్ విగ్రహ దహనం వెనుక వైసీపీ కుట్రే: గొల్ల నరసింహయాదవ్

**-తాడేపల్లి స్క్రిప్ట్ ప్రకారం ఆడిన 'విగ్రహ' డ్రామా**

**-సీసీ పుటేజీలతో వైసీపీ నేతల కుట్ర బట్టబయలు**

**-దళితులపై వైసీపీ దురాక్రమణలకు ప్రజలు దీటుగా స్పందించాలి**

**-వైసీపీ పాలనలో దళితులపై దాడులు, హత్యలే ఎక్కువ**

**-అంబేద్కర్ విగ్రహాన్ని రాజకీయ ఆయుధంగా వాడుతున్న వైసీపీ**



తిరుపతిఎల్లో సింగం

తాడేపల్లి ప్యాలెస్ స్క్రిప్ట్ ప్రకారమే చిత్తూరులో అంబేద్కర్ విగ్రహంపై దాడి జరిగింది అని టీడీపీ తిరుపతి పార్లమెంట్ అధ్యక్షుడు, ఆంధ్రప్రదేశ్ యాదవ సంక్షేమ అభివృద్ధి సంస్థ చైర్మన్ గొల్ల నరసింహ యాదవ్ ఆరోపించారు. తిరుపతి పార్లమెంట్ టిడిపి కార్యాలయంలో జరిగిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ %-% రాష్ట్రాన్ని అశాంతితో నింపాలనే కుట్రలో వైసీపీ నేతలు పాలుపంచుకుంటున్నారని చెప్పారు.చిత్తూరు జిల్లా దేవళంపేటలో అంబేద్కర్ విగ్రహాన్ని దహనం చేసిన ఘటన వెనుక వైసీపీ సర్పంచ్ గోవిందయ్య సహా పలువురు ఉన్నట్లు సీసీ కెమెరాలు, కాల్ లిస్టులు, ఫోన్ లొకేషన్ల ఆధారంగా తేలిందన్నారు. వైసీపీ ప్రభుత్వ హయాంలో దళితులు ఎన్నో దాడులకు, అవమానాలకు గురయ్యారు. గత ఐదేళ్లలో దళితులపై 56,000 దాడులు, 192 హత్యలు జరిగాయని రాజ్యసభలో కేంద్రం తెలిపిందని గుర్తుచేశారు.అంబేద్కర్ విగ్రహాల్ని ధ్వంసం చేసి రాజకీయ లబ్ధి పొందాలనుకోవడందళితులనుఅవమానించడమే," అని ఘాటుగా విమర్శించారు. అంబేద్కర్ పేరు చెప్పుకుంటూ, ఆ మహనీయుని విగ్రహాలనే తగలబెట్టే వైసీపీ విధ్వంసక రాజకీయం ఎక్కడికీ తీసుకెళ్ళదని హెచ్చరించారు.విగ్రహం కాలిన మంట కన్నా, వైసీపీ నేతల నటనకు ఆస్కార్ అవార్డు కూడా తక్కువే," అని వ్యంగ్యంగా వ్యాఖ్యానించిన ఆయన... టెక్నాలజీ ఆధారంగా అసలు కుట్ర బహిరంగమైందన్నారు. జగన్ పాలనలో దళితులు మనశాంతిగా ఒక్కరోజూ గడపలేకపోయారని, వైసీపీ పాలనపై ప్రజలు పునరాలోచించాల్సిన అవసరం ఉందని పిలుపునిచ్చారు. రాజకీయ ప్రత్యర్థులను ఎదుర్కొనలేక విగ్రహ ధ్వంసానికి తెగబడే నేతలకు ప్రజాస్వామ్యంలో స్థానం లేదన్నారు.

## బార్బడోస్ పార్లమెంట్‌లో స్పీకర్ అయ్యన్నపాత్రుడి కి అరుదైన గౌరవం



ఆంధ్రప్రదేశ్ శాసనసభ స్పీకర్ గౌరవ శ్రీ చింతకాయల అయ్యన్నపాత్రుడు గారు బార్బడోస్‌లో పర్యటించారు. ఈ నెల 9వ తేదీ గురువారం ఆయన బార్బడోస్ పార్లమెంట్‌ను సందర్శించారు. ?ఈ సందర్భంగా, ప్రత్యేక ఆహ్వానం మేరకు బార్బడోస్ పార్లమెంట్ దిగువ సభ అయిన 'హౌస్ ఆఫ్ అసెంబ్లీ' స్పీకర్ స్థానంలో గౌరవ అయ్యన్నపాత్రుడు గారు ఆసీనులయ్యారు. ?ఈ స్పీకర్ కుర్చీకి భారతదేశంతో ఒక ప్రత్యేక అనుబంధం ఉంది. 1966లో బార్బడోస్ స్వాతంత్ర్యం పొందినప్పుడు, అప్పటి భారత ప్రభుత్వం బహుమతిగా, అందంగా చెక్కిన ఈ స్పీకర్ కుర్చీని బార్బడోస్‌కు అందించింది.

## లబ్ధిదారులుకు సీఎం సహాయనిధి చెక్కులు పంపిణీ




బొబ్బిలి బ్యూరో ఎల్లో సింగం ప్రతినిధి:-

సీఎం సహాయనిధి ద్వారా మంజూరైన చెక్కులును తెలుగుదేశం పార్టీ కార్యాల యంలో గురువారం పార్వతీపురం ఎమ్మెల్యే బోనెల విజయ్ చంద్ర లబ్ధిదా రులకు పంపిణీ చేశారు. సీతానగరం గ్రామం చెందిన సత్తూరి విజయ్ కుమా ర్ కు 1,40,455 లు, పార్వతీపురం మండలం దాలినాయిడువలస గ్రామానికి చెందిన పోలా రమేష్ బాబు కుటుంబ సభ్యులకు రూ .1,88,037 లు,పార్వతీపురం పట్టణం కొత్తవలస ఆరో వార్డుకి చెందిన స్వామినాయుడు కుటుంబ సభ్యులకు 1,30,176 రూ లు చెక్కును ఎమ్మెల్యే విజయ్ చంద్ర అంద జేశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే విజ య్ చంద్ర మాట్లాడుతూ పేదలకు ఆరో గ్య సమస్యలు ఎదురైతే వైద్యం చేయిం చుకోలేని పరిస్థితి ఉన్న వాళ్లకు ప్రభుత్వం అండగా నిలుస్తుందని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు బాధితులకు ఆర్థిక సహాయం ముఖ్యమంత్రి సహాయ నిధి కింద అందజేస్తున్నారని ఎమ్మెల్యే విజయ్ చంద్ర అన్నారు.ఈ సందర్భంగా లబ్ధిదారులు మాట్లాడుతూ అనారోగ్యంతో బాధపడుతూ ఎంతో ఖర్చుతో కూడిన చికిత్స చేయించుకోవటం కోసం ఎమ్మెల్యే విజయ్ చంద్ర ను సహాయం కోసం అడిగితే అడిగిన వెంటనే సీఎం సహాయ నిధి ద్వారా తమకు ఆర్థిక సహాయం అందజేశారని వారు అన్నారు, వారు చేసిన సహాయం ఎప్పటికీ మర్చిపోమని ఈ సందర్భంగా ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఎమ్మెల్యే విజయ్ చంద్ర లకు కృతజ్ఞత లు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో టీడీపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు...

## సచివాలయ సిబ్బంది ప్రజలకు అందుబాటులో ఉండాలి

### కమిషనర్ ఎన్. మౌర్య



తిరుపతి ఎల్లో సింగం

సచివాలయ సిబ్బంది ప్రజలకు అందుబాటులో ఉండాలని, లేకుంటే శాఖపరమైన చర్యలు తీసుకుంటామని కమిషనర్ ఎన్. మౌర్య సచివాలయ సిబ్బందిని హెచ్చరించారు. గురువారం సాయంత్రం జ్యోతి థియేటర్ సమీపంలోని 30వ వార్డు సచివాలయాన్ని కమిషనర్ అకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ సచివాలయ సిబ్బంది అందుబాటులో ఉండడం లేదనే పిర్యాదులు ఎక్కువగా వస్తున్నాయని తెలిపారు. పనివేలల్లో ఎవరైనా ప్రజలకు అందుబాటులో లేకుంటే వారిపై శాఖపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. అలాగే ప్రజల నుండి వచ్చే పిర్యాదులను పరిశీలించి వీ లైనంత త్వరగా పరిష్కరించాలని సూచించారు. ఆయా విభాగాల కార్యదర్శులు అని వేరు కాకుండా అందరూ కలసి కట్టుగా అభ్జివృద్ధి, పారిశుధ్య పనులను మెరుగ్గా చెపట్టాలని ఆదేశించారు. కమిషనర్ వెంట సచివాలయ సిబ్బంది ఉన్నారు

## భారీ వాహనాలతో ప్రయాణికులు అవస్థలు



సీతంపేట అక్టోబర్ 9(ఎల్లో సింగం)

పాలకొండ సీతంపేట ప్రధాన రహదారి భారీవాహనాలు రాకపోకలు సాగించడం వలనప్రయాణికులు అవస్థలు పడుతున్నారు. ఒడిశాచత్తీస్గడ్ రాష్ట్రాలకు విశాఖపట్నం నుంచి భారీపరికరాలను తరచూ భారీ వాహనాల్లో ఈరహదారి గుండా తరలిస్తున్నారు. దీంతో ఎప్పుడు ప్రమాదంజరుగుతుందనివాహనదారులు ఆందోళన చెందుతున్నారు.ఇలాంటి వాహనాలు గ్రామీణ రహదారులమీదుగా పెద్ద పెద్ద యంత్రాలు తరలించకూడదనినిబంధనలు ఉన్నప్పటికీ ఆ దిశగా అధికారులుదృష్టిసారించకపోవడంతో తరచూవాహనాలుభారీరవాణా సాగిస్తున్నారు. దీనిమూలంగా గ్రామీణ రహదారులుగుంతలమయంగా మారుతున్నాయి.

# ఆపదలో ఉన్నవారికి అండగా సీఎం సహాయనిధి - ఎమ్మెల్యే గళ్ళా మాధవి

## లబ్ధిదారులకు చెక్కులు అందజేసిన ఎమ్మెల్యే గళ్ళా మాధవి





గుంటూరు పశ్చిమ నియోజకవర్గ ఎమ్మెల్యే శ్రీమతి గళ్ళా మాధవి గురువారం పలువురు లబ్ధిదారులకు ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కులను పంపిణీ చేశారు. జీవితంలో అనుకోని పరిస్థితుల వల్ల ఇబ్బందులు ఎదుర్కొంటున్న కుటుంబాలకు ప్రభుత్వం చేయూతగా నిలుస్తోందని, ఆపదలో ఉన్న ప్రజల పక్కనే నిలబడటమే తమ ధ్యేయమని ఎమ్మెల్యే గళ్ళా మాధవి పేర్కొన్నారు. ఎమ్మెల్యే గళ్ళా మాధవి, నియోజకవర్గ పరిశీలకులు సింహాద్రి కనకాచారిలు లబ్ధిదారులకు చెక్కులు పంపిణీ చేశారు.లబ్ధిదారుల వివరాలు: బోయపాటి వెంకట స్వామి (రూ.4,00,000), మన్నవ శ్రీ లక్ష్మి (రూ.41,112), పగడాల వెంకటరావు (రూ.20,524), నీలం అంజలి (రూ.21,717), కంచర్ల రమ్య శ్రీ (రూ.1,21,079), బత్తుల శంకర్ రావు (రూ.84,928), కారసాని శ్రీనివాస్ రెడ్డి (రూ.3,32,090) లకు చెక్కులు పంపిణీ చేశారు.మొత్తం రూ.10,21,450/- విలువైన సహాయనిధిని లబ్ధిదారుల చేతికి అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే గళ్ళా మాధవి మాట్లాడుతూ... ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు సంక్షేమ పాలనలో ఎవ్వరూ నిరాశలో ఉండకూడదు. ప్రజల కష్టాలు తీరే వరకు ప్రభుత్వం తోడుగా ఉంటుంది. పేద, మధ్యతరగతి కుటుంబాలకు సీఎం సహాయనిధి రూపంలో నేరుగా చేయూత అందించడం ప్రభుత్వం మానవతా విలువలకు నిదర్శనం," అని ఎమ్మెల్యే గళ్ళా తెలిపారు.ఈ కార్యక్రమంలో పలువురు కార్పొరేటర్లు, టీడీపీ డివిజన్ అధ్యక్షులు పాల్గొన్నారు.

# లొల్ల గ్రామాన్ని గ్రామపంచాయతీలన్నీ ఆదర్శంగా తీసుకోవాలి

**-పారిశుధ్య కార్మికుల వల్లే ఈ అవార్డు సాధ్యమైంది....**

**-నియోజకవర్గంలోని ప్రతి గ్రామం స్వచ్ఛతతో పరిఢవిల్లాలి....**

**-కొత్తపేట ఎమ్మెల్యే బండారు సత్యానందరావు....**



స్వచ్ఛ ఆంధ్ర పురస్కారాన్ని అందుకున్న లొల్ల గ్రామాన్ని గ్రామపంచాయతీలన్నీ ఆదర్శంగా తీసుకుని ముందుకు వెళ్లాలని కొత్తపేట ఎమ్మెల్యే బండారు సత్యానందరావు అన్నారు. లొల్ల గ్రామ సర్పంచ్ కాయల జగన్నాధాన్ని, పంచాయతీ కార్యదర్శి, సిబ్బందిని గురువారం కొత్తపేట ఎమ్మెల్యే బండారు సత్యానందరావు ఘనంగా సత్కరించారు. గ్రామ అభివృద్ధికి తాను కట్టుబడి ఉన్నానని ఈ సందర్భంగా ఆయన అన్నారు. పరిశుభ్రత మీద శానిటేషన్ మీద దృష్టి పెట్టాలని తాను పదేపదే ఎంపీడీవో కి సూచించానన్నారు. కూటమి అధికారంలోకి వచ్చాక లొల్ల అభివృద్ధికి అనేక చర్యలు తీసుకున్నామని తెలిపారు.పింఛన్లు, సంక్షేమ పథకాలన్నీ అర్హులందరికీ అమలు చేస్తున్నామన్నారు. గ్రామంలో 562 మందికి తల్లికి వందనం జమ చేసామన్నారు. రైతులకు అన్నదాత సుఖీభవ పథకం కింద నగదు జమ చేయడం జరిగిందన్నారు. ఏడాదికి మూడు ఉచిత గ్యాస్ సిలిండర్లు అందజేస్తున్నామన్నారు. 35 మంది ఆటో డ్రైవర్లకు ఆటో డ్రైవర్ల సేవలో పథకంలో రూ.15వేల రూపాయలు జమ చేశామని తెలిపారు. ప్లాస్టిక్ రహిత గ్రామంగా లొల్లను తీర్చిదిద్దడానికి అందరూ సహకరించాలని కోరారు. మోడల్ విలేజ్ లా అభివృద్ధి చేసి రాష్ట్రస్థాయి నుంచి దేశస్థాయి వరకు వెళ్లి ప్రధానమంత్రి మోడీ చేతుల మీదుగా పురస్కారాన్ని అందుకోవాలని ఆకాంక్ష వ్యక్తం చేశారు.రూ.10 లక్షలను గ్రామ అభివృద్ధికి గ్రాంట్ గా మంజూరు చేస్తామన్నారు. గ్రామస్తుల చేత స్వచ్ఛ ప్రతిజ్ఞ చేయించారు. పారిశుధ్య కార్మికుల వల్లే లొల్లకు స్వచ్ఛ ఆంధ్ర పురస్కారం సాధ్యమైందని ఆయన వ్యాఖ్యానించారు. స్వీపర్లను ఘనంగా సత్కరించారు. పారిశుధ్య కార్మికులకు దుస్తులు కొనుగోలు నిమిత్తం రూ.10వేలను అందజేశారు. నియోజకవర్గంలోని ప్రతి గ్రామం స్వచ్ఛతతో అలరారి స్వచ్ఛ నియోజకవర్గంగా పరిఢవిల్లాలని సూచించారు.ఈ కార్యక్రమంలో ముదునూరి వెంకటరాజు (గబ్బర్ సింగ్), ముళ్ళపూడి భాస్కరరావు,కుసంపూడి రామకృష్ణంరాజు, లొల్ల రాజు,పుత్ర సాయిరాం,మెడిద సత్తిబాబు మరియు గ్రామ నాయకులు,కూటమి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# రూ.20 వేలు ఆర్థిక సహాయం చేసిన మంత్రి సుభాష్



రామచంద్రపురం,

అనారోగ్య సమస్యలతో బాధపడుతున్న ఒక వ్యక్తికి రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి వాసంశెట్టి సుభాష్ అండగా నిలిచి రూ. 20 వేలు ఆర్థిక సహాయం అందించి ఆపన్న ఆస్తం అందించారు. వివరాల్లోకెళితే రామచంద్రపురం మండలం వెంకటాయపాలెం శివారు కరణం పేటకు చెందిన కొప్పిశెట్టి అన్నారం అనారోగ్యంతో బాధపడుతున్నారు. కూటమి పార్టీ నాయకుల ద్వారా విషయం తెలుసుకున్న మంత్రి ఆయన ఇంటికి నేరుగా వెళ్లి పరామర్శించి, ఓదార్పు చేసి రూ.20 వేలు చెక్కును ఆర్థిక సహాయంగా అందించారు. కష్టకాలంలో ఉన్న తమ కుటుంబానికి ఆసరాగా నిలిచిన మంత్రి సుభాష్ కు కృతజ్ఞతలు తెలిపారు. మంత్రి సేవా నిరతకి పలువురు గ్రామ ప్రజలు కృతజ్ఞతలు చెప్పారు. మంత్రి సుభాష్ వెంట కూటమి పార్టీ నాయకులు టేకుమూడి సత్యనారాయణ, నాగరాజు, రాజేష్, గ్రామ పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

# మాజీ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి స్పందించాలి: జిందాల్ నిర్వాసితులు

## కొనసాగుతున్న రిలే నిరాహార దీక్షలు



జిందాల్ నిర్వాసితుల నిరసన కార్యక్రమం 111 వ రోజు కొనసాగుతుంది. స్థానిక బొడ్డవర లో ఈ రోజు నిర్వాసితులు మాట్లాడుతూ తాము గతం లో మాజీ ముఖ్యమంత్రి, దివంగత నేత అయిన వై.యస్ రాజశేఖర్ రెడ్డి హయాం లో పరిశ్రమలు వస్తాయి, ఈ ప్రాంతం లో అభివృద్ధి జరుగుతంది, ఉద్యోగాలు వస్తాయి అంటే తమ భూములు ఇచ్చామన్నారు. నేటికి 18 సంవత్సరాలు అయినా కంపెనీ కట్టకుండా, ఇచ్చిన హామీలు అమలు చేయకుండా జిందాల్ యాజమాన్యం తమని మోసం చేసింది అని అన్నారు.భూములు నాటి నుండి తమ ఆధీనం లోనే ఉన్నాయని, తాము సాగుచేసుకుంటూ జీవనం కొనసాగిస్తున్నామని అన్నారు. జిందాల్ యాజమాన్యం కంపెనీ కట్టకుండా 2023 లో జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వం లో %మీవీజు% పార్క్ ల కి జి.ఓ తీసుకొచ్చారు అని అని అన్నారు. జిందాల్ యాజమాన్యం అప్పటికే ఉద్యోగాలు ఇస్తాం, కంపెనీ లో వాటాలు ఇస్తాం అని మోసం చేయడం తో ,ఇంకో మోసానికి తలపెడుతున్న జిందాల్ యాజమాన్యం కి వ్యతిరేకంగా తాము నిరసన తెలియజేశాము అని అన్నారు. 2023 లో జి.ఓ నంబర్ 14 తీసుకువచ్చి ఇక్కడ %మీవీజు% పార్క్ ల పేరుతొ రియల్ ఎస్టేట్ వ్యాపారాలకి ఒడిగట్టి తమ భూములను తెగనమ్మే ప్రయత్నం చేస్తున్నారు అని మండిపడ్డారు. అయితే 2023 లో జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వం %మీవీజు% పార్క్ ల కి భూమి పూజ చేద్దాం అని తలపెడితే , రైతులు అందరూ కలిసి నిరసన తెలియజేయగా, జిల్లా పెద్దలు ,నియోజక వర్గ పెద్దలు సమస్యను మాజీ సీఎం జగన్మోహన్ రెడ్డి ద్రుష్టి లో పెట్టగా , రైతుల సమస్యల ను ,వాస్తవ పరిస్తితుల ను తెలుసుకుని రైతుల మొర ఆలకించిన జగన్మోహన్ రెడ్డి భూమి పూజ ఆపడం జరిగింది అని అన్నారు. నేడు తాము వ్యవసాయం చేసుకుంటున్న అదే భూముల్లో దౌర్జన్యం గా ప్రవేశించడం అన్యాయం అని అన్నారు. రాజశేఖర్ రెడ్డి ఆలోచనలను కొనసాగిస్తూ, రైతుల పట్ల ఆయన చూపిన నిబద్ధతను కొనసాగిస్తూ,2023 లో రైతుల పట్ల కరుణ చూపిన జగన్ నేడు కూడా తమకు అండగా నిలవాలి అని కోరారు.మీ పార్టి పెద్దలు,ప్రజాప్రతినిధులు, రాజకీయ నాయకులు తమ పక్షాన నిలిచి తమ సమస్యలను ప్రభుత్వం దాకా తీసుకెళ్లాలి అని మాజీ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి ని కోరారు.

# గుంతల మయంగా మారిన పూతికివలస రహదారి

## 43 గ్రామాలు గిరిజనులు తీవ్ర ఇబ్బందులు



సీతంపేట అక్టోబర్ 9(ఎల్లో సింగం)

సీతంపేట మండలం మర్రిపాడు. పూతికి వలస,ఈతమాను గూడ ప్రధాన రహదారి గుంతలమయంగా మారింది దీంతో 43 గిరిజనగ్రామాలుకు చెందిన గిరిజనులు తీవ్ర ఇబ్బందులుపడుతున్నారు. రోడ్లు భవనాల శాఖ అధికారులుపట్టించుకునే పరిస్థితి లేకపోవడంతో రోడ్లునిర్వాహన అస్తవ్యస్తంగా మారింది. దీంతోవాహనదారులు తరచూ రోడ్డు ప్రమాదాలు జరిగిగాయాల పాలవుతున్నారు. 12సంవత్సరాలనుండి రహదారి రిపేరు కు నోచుకో లేదనిసిపిఎం జిల్లా కార్యవర్గ సభ్యులు తిరుపతిరావుఆరోపించారు.

# నకిలీ మద్యం సరఫరాను ఉపేక్షించేదే లేదు

- నకిలీ మద్యంపై తప్పుడు ప్రచారం చేసిన వారిపై బిఎన్ఎస్ సెక్షన్ల కింద చర్యలు
- నవోదయం కింద ఇప్పటికే 21 జిల్లాలను సారా రహిత జిల్లాలుగా చేశాం
- ములకలచెరువు కల్తీ మద్యం సంఘటనలో ఎంతటివారున్నా చర్యలు తప్పవు
- రాష్ట్ర ఎక్సైజ్,భూగర్భ గనుల శాఖామాత్యులు కొల్లు రవీంద్ర

అమరావతి,ఎల్లో సింగం

రాష్ట్రంలో కల్తీ మద్యాన్ని తయారు చేసే వారిని ఉపేక్షించేదే లేదని రాష్ట్ర గనులు, భూగర్భ వనరులు, ఎక్సైజ్ శాఖామాత్యులు కొల్లు రవీంద్ర అన్నారు. ఈమేరకు ఏపి సచివాలయంలో నిర్వహించిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ... నకిలీ మద్యం నివారణకు ఎక్సైజ్ శాఖలోని ఎన్ఫోర్సుమెంట్ విభాగం సమర్ధవంతంగా పనిచేస్తోందన్నారు. మద్యం తయారీని నియంత్రించేందుకు కట్టుదిట్టమైన చర్యలు తీసుకుంటున్నాం. నవోదయం కింద ఇప్పటికే 21 జిల్లాలను సారా రహిత జిల్లాలుగా మార్చాం. అక్రమ మద్యం నియంత్రణపై ఇప్పటికే ముఖ్యమంత్రి స్పష్టమైన ఆదేశాలు జారీ చేశారని, ఎట్టి పరిస్థితుల్లోను అక్రమ మద్యానికి రాష్ట్రంలో తావు లేకుండా చూస్తున్నామన్నారు. కూటమి ప్రభుత్వం వచ్చాక ఎన్ఫోర్సుమెంట్‌ను మరింత కట్టుదిట్టం చేశామ్నారు. రాష్ట్ర వ్యాప్తంగా సరిహద్దో చెక్ పోస్టుల పనితీరు బాగా మెరుగుపడిందన్నారు. అదే విధంగా రాష్ట్రంలో 5 ప్రాంతాల్లో ల్యాబ్‌లను ఏర్పాటు చేసి అవసరమైన తనిఖీలు చేసి నాణ్యమైన మద్యం సరఫరాకు తగిన చర్యలు చేపట్టినట్టు తెలిపారు. ఈనెల 3న మాకు అందిన ఫిర్యాదు మేరకు అన్నమయ్య జిల్లాలో తనిఖీలు నిర్వహించగా, కదిరినాథ్ కోట గ్రామంలోని ఒక షెడ్ వద్ద 30 క్యాన్లు స్పిరిట్, కార్టన్‌లు, బాటిల్ క్యాప్స్ తదితర వస్తువులు గుర్తించాం. ఆ మేరకు అదేపల్లి జనార్ధన్ రావు. కొడాలి శ్రీనివాసరావు తదితరులపై కేసు నమోదు చేశామన్నారు. అదే సమయంలో తెనాలికి చెందిన రామకృష్ణ, కొడాలి శ్రీనివాసరావు పేరుతో ఉన్న వైన్స్, బార్లపై విచారణ కొనసాగిస్తున్నాం. ములకచెరువు, ఇబ్రహీంపట్నంలో నకిలీ మద్యం తయారీ విషయంలో ప్రభుత్వం చాలా సీరియస్ గా ఉందన్నారు. గత ప్రభుత్వం నకిలీ మద్యం విషయంలో చాలా ఉదాసీనంగా వ్యవహరించిందని కూటమి ప్రభుత్వం వచ్చాక నకిలీ మద్యం తయారీపై దృష్టి సారించిందని పేర్కొన్నారు. కూటమి అధికారంలోకి వచ్చాక కొత్త మద్యం బ్రాండ్లను తీసుకొచ్చి సామాన్యుడికి కూడా అందుబాటులో నాణ్యమైన మద్యం అందుబాటులో ఉండేలా చర్యలు చేపట్టామన్నారు. మద్యం కల్తీని వైసీపీ నేతలు రాజకీయం చేయడం సిగ్గుచేటని కొల్లు రవీంద్ర ఎద్దేవా చేశారు. సాధారణ మరణాలను సైతం కల్తీ మద్యం మరణాలంటూ వైసీపీ నేతలు రాద్దాంతం చేయడం దుర్మార్గం అన్నారు. 'సాక్షి' పత్రికలో 8-10-2025న ప్రచురించిన వార్తల్లో కోటేశ్వరరావు గారి మరణానికి కారణం తెలియకుండానే కల్తీ మద్యం అని పేర్కొన్నారు. కనిగిరి మండలంలోని వినయ్ (పెద్దన్న) విషయంలో కూడా ఇదే తరహా తప్పుడు కథనాలు రాశారు. ఇటువంటి ప్రచారాలు చేసినవారిపై పిఎన్ఎస్ సెక్షన్ 353,



356 ప్రకారం చర్యలు తీసుకుంటాం. ప్రభుత్వ ప్రతిష్ఠకు భంగం కలిగించే వార్తలు రాసినా, సోషల్ మీడియా, ప్రింట్ లేదా ఎలక్ట్రానిక్ మీడియా అయినా కఠిన చర్యలు తప్పవు," అని మంత్రి హెచ్చరించారు. కూటమి ప్రభుత్వం ప్రజా సంక్షేమానికి అధిక ప్రాధాన్యం కల్పిస్తోందని, తప్పు చేసిన వారు ఎంతటివారనా ఉపేక్షించబోమన్నారు. కూటమి ప్రభుత్వంలో కల్తీ మద్యం తయారీకి తావు లేదు. 2019%-%24 మధ్య ఇలాంటి సంఘటనలు జరిగినట్లు అనుమానం ఉంది. వాటిపై కూడా దర్యాప్తు జరిపిస్తామని మంత్రి కొల్లు రవీంద్ర అన్నారు. తెనాలి నియోజవర్గ వైసీపీ బూత్ కన్వీనర్ కొడాలి శ్రీనివాసరావు మద్యం కల్తీలో భాగస్వామిగా ఉన్నప్పటికీ జగన్ రెడ్డి ఎందుకు చర్యలు తీసుకోలేదో సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు. గత ఎన్నికల్లో మద్యం కుంభకోణాలు, తప్పుడు పనులు చేసిన వారికి టిక్కెట్లు ఇచ్చి మంత్రిపదవులు ఇచ్చారు. జగన్ రెడ్డి జీవితం అంతా శవ రాజకీయాలేనన్నారు. తండ్రి మరణాన్ని, బాబాయి చావును రాజకీయం చేశాడన్నారు. తెనాలికి చెందిన కొడాలి శ్రీనివాస్ కు ఈ నకిలీ మద్యం కేసుతో సంబంధాలున్నాయి, జయచంద్రా రెడ్డి అనే వ్యక్తికి కూడా భాగస్వామ్యం ఉందని తెలిసింది. ఇబ్రహీంపట్నానికి చెందిన జనార్దన్ అనే వ్యక్తి షాపులపై తనిఖీలు జరిగాయని, జనార్దన్ సోదరుడు అద్దెపల్లి జగన్మోహన్ రావును కూడా అదుపులోకి తీసుకున్నామన్నారు. ఇబ్రహీంపట్నంలోని ఏఎన్ఆర్ బార్ ద్వారా కల్తీ మద్యాన్ని అమ్మినట్లు తేలడంతో కఠిన చర్యలు తీసుకున్నామన్నారు. మద్యం కేసులో ఉన్నందున టీడీపీ నేత జయచంద్రారెడ్డిని పార్టీ నుండి సస్పెండ్ చేశామన్నారు. అదే సమయంలో కల్తీ మద్యం విషయంలో నిర్లక్ష్యం వహించిన ఎక్సైజ్ ఎస్ఐని సస్పెండ్ చేశామన్నారు. ఈ కేసులోని ప్రతి ఒక్కరిపనా చట్ట ప్రకారం తగిన చర్యలు తీసుకుంటాం. కల్తీ మద్యం కేసుతో సంబంధం ఉన్న తెనాలికి చెందిన కొడాలి శ్రీనివాసరావుపై వైసీపీ ఇప్పటి వరకు ఎందుకు చర్యలు తీసుకోలేదో సమాధానం చెప్పాలని మంత్రి కొల్లు రవీంద్ర డిమాండ్ చేశారు. ఈమీడియా సమావేశంలో ఎక్సైజ్ శాఖ కమీషనర్ శ్రీధర్,ఎన్ఫోర్సుమెంట్ డైరెక్టర్ రాహుల్ దేవ్ శర్మ పాల్గొన్నారు.

# వసతిగృహాలకు వసతులు కల్పనలో ఎలాంటి లోటు లేదు

- కూటమి ప్రభుత్వం అందుకు కృషి చేస్తోంది
- 5 ఏళ్ళు వసతి గృహాల మౌలిక వసతులు గాలికొదిలేసిన వైసీపీ ప్రభుత్వం
- 15 నెలల్లోనే హాస్టళ్ళలో అన్ని సదుపాయాలు కల్పిస్తున్నాం
- ఆకతాయిల తీరు మారకపోతే జైలుకు పంపిస్తాం
- ఎమ్మెల్యే ఆదిరెడ్డి శ్రీనివాస్
- బిసి బాలికల వసతి గృహం ఆకస్మిక తనిఖీ





రాజమహేంద్రవరం: ఎల్లో సింగం

ఐదేళ్ళ వైసీపీ పాలనలో సంక్షేమ వసతి గృహాల్లో మౌలిక సదుపాయాలను గాలికి వదిలేశారని రాజమండ్రి సిటీ ఎమ్మెల్యే ఆదిరెడ్డి శ్రీనివాస్ (వాసు) విమర్శించారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన ఈ15 నెలల్లో ప్రభుత్వ సంక్షేమ వసతి గృహాల్లో అన్ని మౌలిక సదుపాయాలు కల్పిస్తున్నామని ఆయన చెప్పారు. గణేష్ చౌక్ లో ఉన్న బీసీ బాలికల వసతి గృహాన్ని గురువారం స్థానిక నాయకులతో కలిసి ఎమ్మెల్యే ఆదిరెడ్డి వాసు పరిశీలించారు. ఈ సందర్భంగా వసతి గృహంలోని బాలికలకు అందుతున్న సదుపాయాలు, రక్షణ చర్యలు గురించి ఆయన ఆరా తీశారు. సదుపాయాలు బాగున్నాయని, భోజనం కూడా బాగుంటోందని, పాలు,గుడ్డు ఇస్తున్నారని, రక్షణ చర్యలు కూడా చేపట్టారని, తామంతా నిశ్చింతగా ఉన్నామని బాలికలు ఎమ్మెల్యే ఆదిరెడ్డి వాసుతో ఆనందంగా చెప్పారు. అనంతరం ఆయన మాట్లాడుతూ జగన్ పాలనలో ఈ హాస్టల్ లో ఉన్న 20 మరుగుదొడ్లు అధ్వాన్నంగా ఉండేవని 100 మంది బాలికలు ఉంటే కేవలం రెండు మాత్రమే పని చేసేవని ఆయన అన్నారు. బాలికలు విద్యాలయాలకు వెళ్ళడానికి తెల్లవారుజామున లేచి తయారవ్వాల్సివచ్చేదని ఆయన గుర్తు చేశారు. కూటమి అధికారంలోకి రాగానే సీఎస్సార్ నిధులతో వసతి గృహంలో మరుగుదొడ్లు బాగు చేయించి అందరికీ అందుబాటులోకి తీసుకువచ్చామని ఎమ్మెల్యే ఆదిరెడ్డి శ్రీనివాస్ చెప్పారు. అలాగే వై.జంక్షన్ వద్ద ఉన్న బాలుర వసతి గృహంలో కూడా మరుగుదొడ్లు బాగుచేయించామని, అదనంగా మరుగుదొడ్లు కట్టించామని,30 మరుగుదొడ్లు అందుబాటులోకి వచ్చాయని ఆయన చెప్పారు. ఆర్ట్స్ కాలేజీ వద్ద ఉన్న ఎస్టీ వసతి గృహంలో కూడా సీఎస్సార్ నిధులతో సదుపాయాలు కల్పించామని ఆయన వివరించారు. ఇక్కడ రంపచోడవరం,మారేడుమిల్లి తదితర ప్రాంతాల నుంచి వచ్చిన విద్యార్థులు ఉంటున్నారని ఆయన తెలిపారు. ఈ 15 నెలల్లో పేపరుమిల్లు తదితర వాటినుంచి రూ.86 లక్షల సీఎస్సార్ నిధులతో వసతి గృహాల్లో మౌలిక సదుపాయాలు కల్పించామని ఎమ్మెల్యే ఆదిరెడ్డి శ్రీనివాస్ చెప్పారు. రైతు బజారు వెనుక కొందరు ఆకతాయిలు మద్యం,మాదక ద్రవ్యాలు సేవించడం తమ దృష్టికి వచ్చిందని, వాటిని అరికట్టేందుకు చర్యలు చేపట్టామని,స్థానిక వ్యాపారులు ఈ బాధ్యత తీసుకోవాలని సూచించామని ఎమ్మెల్యే ఆదిరెడ్డి శ్రీనివాస్ తెలిపారు. ఆకతాయిల తీరు మారకపోతే వారిని జైలుకు పంపిస్తామని ఆయన హెచ్చరించారు.

# 56 కేజీల భారీ అబిమానంతో ముత్తుముల జన్మదిన వేడుకలు



ప్రకాశం జిల్లా కోమరోలు మండలం తాటిచెర్ల మోటు సర్కిల్ లో కోమరోలు మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు భోనేని వెంకటేశ్వర్లు ఆధ్వర్యంలో గౌ " ఎమ్మెల్యే " శ్రీ ముత్తుముల అశోక్ రెడ్డి గారి జన్మదిన వేడుకలు ఏర్పాటు చేశారు

ముఖ్య అతిథిగా తెలుగుదేశం పార్టీ నాయకులు శ్రీ ముత్తుముల క్రిష్ణకిశోర్ రెడ్డి గారు పాల్గొన్నారు 56 కేజీల భారీ కేక్ ని కట్ చేసి బాణా ,సంచాలతో స్వాగతం పలికి వారి అభిమానాన్ని చాటుకున్నారు అనంతరం క్రిష్ణ కిశోర్ రెడీ గారికి శాలువా , పూలమాల వేసి ఘనంగా సన్మానించారు కార్యక్రమంలో కోమరోలు మండల తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు అభిమానులు భారీగా పాల్గొన్నారు

# టీడీపీ సభ్యత్వంతోనే కార్యకర్తలకు అండ

## గ్రామ టిడిపి నాయకులు టిడిపి సభ్యత్వ కార్డుల పంపిణీ

ఎల్లో సింగం హొళగుంద,అక్టోబర్ 9

టీడీపీ సభ్యత్వ నమోదు తో నాయకులకు,కార్యకర్తలకు తెలుగుదేశం పార్టీ అండగా ఉంటుందని టిడిపి నాయకులు అన్నారు.ఈ సందర్భంగా మండల కేంద్రమైన హొళగుందలోని బూత్ నెంబర్ 38,40 లలో తెలుగుదేశం పార్టీ సభ్యత్వ కార్డులను టిడిపి నాయకులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో టిడిపి మండల కన్వీనర్ తిప్పయ్య మాట్లాడుతూ దేశంలో ఏ రాజకీయ పార్టీకి లేని సభ్యత్వ భరోసా తెలుగుదేశం పార్టీలో కార్యకర్తలకు ఉందని అన్నారు. టీడీపీ జాతీయ అధ్యక్షుడు నారా చంద్రబాబునాయుడు, జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ కార్యకర్తలకు అన్ని విధాలుగా ఆదుకోవాలనే ఆలోచనతో బీమా ఏర్పాటు చేశారని తెలిపారు. కార్యకర్తలు ప్రమాదాలకు గురైనా,మరణించినా బీమా సౌకర్యం వర్తిస్తుందని వెల్లడించారు.తెలుగుదేశం కార్యకర్తలకు సభ్యత్వ కార్డులే అసలైన గుర్తింపని,అధికారంతో సంబంధం లేకుండా ఎప్పుడూ ప్రజలకోసం పనిచేసే పార్టీ తెలుగుదేశం పార్టీ అని మండల, గ్రామ నేతలు ఇంటింటికీ వెళ్లి సభ్యత్వ కార్డులు పంపిణీ చేయాలని అన్నారు.ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ మండల కన్వీనర్ డాక్టర్ తిప్పయ్య,నాయకులు గిరి,వలి భాష,ఖాదర్, అల్తాఫ్, వెంకటేష్, శాలి అమాన్ తదితరులు కార్యకర్తలు పాల్గొన్నారు...



# మహిళలు వృత్తి విధ్యా కోర్స్‌లను సద్వినియోగం చేసుకొని ఆర్థికంగా ఎదగాలి

## జిఎం(పర్సనల్) వెల్ఫేర్ అండ్ సిఎస్ఆర్ జి.వి.కిరణ్ కుమార్

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఎల్లో సింగం

కొత్తగూడెం కార్పొరేట్ ఏరియాలోని సింగరేణి సేవా సమితి అధ్వర్యంలో గురువారం నాడు బాబుక్యాంప్, ఎన్.కే.నగర్ మహిళలకు ఉచిత మగ్గం వర్క్, టైలరింగ్ శిక్షణా తరగతులను కొత్తగూడెం పరిసర ప్రాంత మహిళలకు ప్రీ ప్రైమరీ టీచర్ ట్రైనింగ్ క్లాసులను జిఎం(పర్సనల్) వెల్ఫేర్ అండ్ సిఎస్ఆర్ జి.వి.కిరణ్ కుమార్ ముఖ్య అతిథిగా హాజరయి ప్రారంభించారు.ఈ సందర్భంగా జిఎం(పర్సనల్) వెల్ఫేర్ అండ్ సిఎస్ఆర్ జి.వి.కిరణ్ కుమార్ మాట్లాడుతూ సింగరేణి సేవా సమితి ముఖ్య ఉద్దేశం ఉద్యోగ కుటుంబ మహిళలు ప్రాజెక్టు ప్రభావిత పరిసర ప్రాంత మహిళలు ఆర్థికముగా ఎదిగి మహిళలు ప్రాజెక్టు ప్రభావిత పరిసర ప్రాంత మహిళలు ఆర్థికముగా ఎదిగి ఉపాధి పొందాలని, కావున సింగరేణి సేవా సమితి ఆధ్వర్యంలో వృత్తి విద్యా కోర్సులను నిర్వహిస్తున్నామని దీనిని సక్రమంగా ఉపయోగించుకొని, క్రమం తప్పకుండా హాజరై, కోర్సు పూర్తి చేసి మంచి శిక్షణ పొంది వృద్ధిలోకి రావాలని కోరారు. ఇందులో భాగంగా బాబుక్యాంప్, ఎన్.కే.నగర్ మహిళలకు ఉచిత మగ్గం వర్క్, టైలరింగ్ శిక్షణా తరగతులను సింగరేణి స్కూల్ నందు కొత్తగూడెం పరిసర ప్రాంత మహిళలకు 6 నెలల పాటు నిర్వహించబోయే ప్రీ ప్రైమరీ టీచర్ ట్రైనింగ్‌క్లాసులనుప్రారంభించుకుంటున్నా మని అన్నారు. ఈ కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకొని ఆర్థికంగా ఎదగాలని ముఖ్యంగా ఈ యొక్క వృత్తి విద్యా కోర్సులు చాలా విలువైనవని శ్రద్ధగా నేర్చుకోవాలని కోరారు.ఈ వృత్తి శిక్షణ అనంతరం నిర్వహించే పరీక్షలో ఉత్తీర్ణత సాధించిన అభ్యర్థులకు ఖాదీ గ్రామోద్యోగ్ మహా విద్యాలయ- హైదరాబాద్ వారిచే సర్టిఫికెట్లు కూడా అందచేయబడునని, ఈ వృత్తి శిక్షణా కోర్సులు నేర్చుకున్న మహిళలు తాము నేర్చుకున్న వృత్తి శిక్షణ ద్వారా యూనిట్లను నెలకొల్పుకొని తమతో పాటు మరికొందరికి జీవనోపాధి కల్పించాలని, అదే విధముగా తాము తయారు చేసిన వాటిని హైదరాబాద్ నాంపల్లి ఎగ్జిబిషన్ నందు స్టాల్స్ ఏర్పాటుచేసుకొని విక్రయించేందుకు కూడా సింగరేణి సంస్థ సహాయం చేస్తుంది అని తెలిపారు. ఈ కార్యక్రమంలో



జిఎం(పర్సనల్) వెల్ఫేర్ అండ్ సిఎస్ఆర్ జి.వి.కిరణ్‌కుమార్‌తోపాటుడిజిఎం(పర్సనల్) కేసా నారాయణరావు, వెల్ఫేర్ పిఏ కే.వరప్రసాద రావు, సేవా కొ ఆర్డినేటర్ ఇజాజ్ షరీఫ్, సేవాసెక్రెటరీ మాధవీ స్వర్ణ లత, సేవా కో-ఆర్డినేటర్లు కే.సుజాత, పుష్ప, సంధ్య, పద్మావతి, శిక్షకులు ఇతర సేవా సభ్యులు పాల్గొన్నారు.

# రామవరంలో శెట్టి బలిజ సంఘం సోదరీమణులకు అట్లతద్ది శుభాకాంక్షలు

## సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు పట్టణ కార్యదర్శి కంచర్ల జమలయ్య.

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఎల్లో సింగం

రామవరం గోధుమ వాగు బ్రిడ్జి దగ్గర శెట్టి బలిజ సంఘం వారు ఏర్పాటు చేసిన అట్లతద్ది పండగ శుభాకాంక్షలు తెలియజేసిన సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు, కొత్తగూడెం పట్టణ కార్యదర్శి కంచర్ల జమలయ్య మాట్లాడుతూ అట్లతద్ది పండుగ రోజు మహిళా సోదరీమణులు తెల్లరుజామునే లేసి గుమ్మాలకు తోరణాలతో ముస్తాబు చేసి పాలు పొట్లకాయ తో నైవేద్యం సమర్పించి ఇంట్లో తూర్పు దిక్కున మండపం ఏర్పాటు చేసి ఉపవాస దీక్షను ప్రారంభిస్తారు గౌరమ్మ తల్లికి పూజలు నిర్వహించి గోమాతకు పూజలు నిర్వహించి సాయంత్రం కాల సమయంలో చంద్రుడు చూసే వారికి కూడా అత్యంత నిష్టలతో ఉపవాస దీక్ష చేసి ఉపవాసమే ఉపవాసాన్ని చంద్రుడు చూసిన తర్వాత విరమిస్తారు అనంతరం ఆటపాటలతో ఉయ్యాలలూగుతూ నృత్యాలు చేస్తూ మహిళా సోదరీమణులు సంతోషంగా అట్లతద్ది పండుగ నిర్వహించుకుంటారు కొత్తగూడెం శాసనసభ్యులు హైదరాబాద్ లో ఉండటం వలన చారవాణి ద్వారా అట్లతద్ది పండగ శుభాకాంక్షలు తెలియజేశారు మరియు సిపిఐ జిల్లా కార్యదర్శి సాబీర్ పాషా కూడా శెట్టిబలిజ సంఘం సోదరీమణులకు



అట్లతద్ది శుభాకాంక్షలు తెలియజేశారు ఈ కార్యక్రమంలో మాజీ కౌన్సిలర్ పాటి మోహన్రావు ,మండల అధ్యక్షులు సప్పిడి కోటేశ్వరరావు జిల్లా నాయకులు పితాని సత్యనారాయణ, పి. సత్యనారాయణ, కుడిపూడి సత్యనారాయణ, గుబ్బల శీను, రాము , రామకృష్ణ ,మట్టపర్తి రమేష్, వాసు, పితాని శీను, మహిళా సోదరిమల అధిక సంఖ్యలో పాల్గొన్నారు

# ఎజిఎం (ఫైనాన్స్) కే. హన సుమలత కి సన్మానం

## ముఖ్యఅతిథిగా పాల్గొన్న ఏరియా జీఎం ఎం. షాలెం రాజు



భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఎల్లో సింగం

కొత్తగూడెం ఏరియాలో గురువారం న కొత్తగూడెం ఏరియా ఫైనాన్స్ డిపార్ట్మెంట్ నందు ఎజిఎం గా విధులు నిర్వహిస్తూ 31 సెప్టెంబర్ న పదవీవిరమణ పొందిన కే. హన సుమలత కి కొత్తగూడెం ఏరియా జిఎం జిఎం ఎం.షాలెం రాజు పుష్పగుచ్చం, శాలువా జ్ఞాపికతో ఘనంగా సన్మానించడం జరిగింది. ఈ సందర్భంగా కే. హన సుమలత సింగరేణి ఫైనాన్స్ విభాగములో చేసిన సేవలను గుర్తుచేసుకొని వారు, వారి దగ్గరకు వచ్చిన ఫైల్ ను క్షుణ్ణంగా చదివి, పరిశీలించిన తరువాతే ప్రతి ఫైల్ క్లియర్ చేసే వారిని, వారి దగ్గర క్లియర్ అయిన ఫైల్ క్లియర్ కాకుండా మరలా తిరిగి వచ్చిన సందర్భాలు చాలా తక్కువ అని ఈ సందర్భంగా వారు సేవలను కొనియాడారు.ఈ కార్యక్రమంలో కొత్తగూడెం ఏరియా జిఎం ఎం.షాలేం రాజు తో పాటు, ఎస్ఓటు జిఎం జీవి కోటిరెడ్డి, ఏరియా ఇంజనీర్ కే.సూర్యనారాయణ రాజు, ఎజిఎం (సివిల్) సిహెచ్.రామ కృష్ణ, డిజిఎం(పర్సనల్) జీ.వి. మోహన్ రావు, డిజిఎం (ఐఈ) ఎన్.యోహన్, వికే సిఎం ప్రాజెక్ట్ ఆఫీసర్ ఏం శ్రీ రమేష్, ఏరియా సేఫ్టీ ఆఫీసర్ ఎం.వెంకటేశ్వర్లు, ఇతర విభాగాధిపతులు, అధికారులు జిఎం కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

# భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రెస్ క్లబ్ ముఖ్య సమావేశం

## జిల్లా ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు రత్నకుమార్ ఆధ్వర్యంలో సమావేశం.

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఎల్లో సింగం

కొత్తగూడెం జిల్లా ప్రెస్ క్లబ్ వెల్ఫేర్ ట్రస్ట్ అధ్యక్షుడు రత్నకుమార్ ఆధ్వర్యంలో ప్రెస్ క్లబ్ సమావేశం జరిగింది.ఈ సందర్భంగా అధ్యక్షుడు రత్నకుమార్ మాట్లాడుతూ ప్రజాసమస్యలపై ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలను ప్రజల్లోకి తీసుకెళ్లి చైతన్య పరచడంలో పాత్రికేయులు ప్రధాన భూమిక పోషిస్తున్నారని . రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో ప్రజలను ఎలా ఆకర్షించే ప్రయత్నాలు చేస్తున్నాయో సమగ్రంగా ప్రజల్లోకి తీసుకెళ్లాలని సూచించారు. మీడియా ప్రజలకు ప్రభుత్వానికి మధ్య వారధిగా ఉండాలని, ప్రజల సమస్యలను నిబద్ధతతో



వెలుగులోకి తేవాలని ఆయన అన్నారు..ఈ సమావేశంలో జిల్లా స్టాఫ్ రిపోర్టర్లు గోపి, సతీష్, బరిగెల భూపేష్, మనోజ్, బాలకృష్ణ, దుర్గాప్రసాద్, రబ్బానీ, రిషి, పాల్గుణ, శ్రీమన్నారాయణ, వాసు, తదితర పాత్రికేయులు పాల్గొన్నారు.

# అంబేద్కర్ సిద్ధాంతాలపై దాడి క్షమించరానిది

## ఎమ్మెల్యే విజయ్ చంద్ర






బొబ్బిలి బ్యూరో ఎల్లో సింగం ప్రతినిధి:- మాజీ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి ప్రోత్సాహంతోనే వైసీపీ పేటియం గాళ్లు అంబేద్కర్ విగ్రహాన్ని దహనం చేశారని, అది అంబేద్కర్ సిద్ధాంతాలపై దాడిని అది క్షమించరాని నేరమని ఎమ్మెల్యే విజయ్ చంద్ర అన్నారు. పార్వతీపురం పట్టణంలోని గురువారం అంబేద్కర్ విగ్రహానికి ఎమ్మెల్యే విజయ్ చంద్ర పాలాభిషేకం,పూలభిషేకం చేసి నిరసన తెలియజేశారు. చిత్తూరు జిల్లా వెదురు కుప్పంలో వైసీపీ పేటీయం గాళ్లు అంబేద్కర్ విగ్రహాన్ని దహనం చేసిన ఘటన ను నిరసిస్తూ నిరసన కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే బోనెల మాట్లాడుతూ దళితుల కోసం పోరాడి వారికి సమాజంలో ప్రత్యేక స్థానం కల్పించిన వ్యక్తి అంబేద్కర్ అని ఎమ్మెల్యే బోనెల విజయ్ చంద్ర అన్నారు. దళితు ల దృష్టిలో దేవునితో సమానమైన అం బేద్కర్ కు అవమానం జరిగిందని అది జాతీయ అవమానంగా భావిస్తున్నామ ని ఎమ్మెల్యే బోనెల విజయ్ చంద్ర పేర్కొ న్నారు. మోడల్ ఫాదర్ ఆఫ్ ఇండియా గా గుర్తింపబడ్డ ఆయన సిద్ధాంతాలు ఆశయాలు పై జరిగిన దాడిని తీవ్రస్థాయిలో ఖండిస్తున్నట్లు ప్రకటించారు. దేశంలో అంబేద్కర్ రాజ్యాంగం నడుస్తుంది గానీ రాజారెడ్డి రాజ్యాంగం నడవదని, జగన్మోహన్ రెడ్డి దీనిని గుర్తు చేసుకోవాలని ఎమ్మెల్యే బోనెల విజయ్ చంద్ర అన్నారు. ఇటువంటి చర్యలు సహించరానివని అన్నారు. ప్రజలిచ్చిన ఇటువంటి చర్యలు సహించరానివని అన్నారు. ప్రజలిచ్చినతీర్పుని జీర్ణించుకోలేక వైసీపీ నాయకు లు అనేక అకృత్యాలకు పాల్పడుతు న్నారని అన్నారు. సమాజంలో దళితుల కు న్యాయం జరుగుతుందంటే అది అంబేద్కర్ పుణ్యమే అని అటువంటి వ్యక్తి విగ్రహాన్ని దహనం చేసేంత నీచా నికి ఒడి కట్టడం సరికాదన్నారు. జగన్ జాతీయ దళిత ద్రోహిగా ఎమ్మెల్యే బోనె ల పేర్కొన్నారు. త్వరలోనే దళితులంతా తగిన గుణపాఠం చెబుతారని పేర్కొన్నా రు ఈ కార్యక్రమంలో టీడీపీ నాయకులు,కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు...

## అనాసాగరం గ్రామంలో "సూపర్ జీఎస్టీ - సూపర్ సేవింగ్స్" కార్యక్రమం

### ఏపీ ప్రభుత్వం విప్



నందిగామ ఎల్లోసింగం పట్టణం పరిధిలోని అనాసాగరం గ్రామంలో గురువారం నాడు "సూపర్ జీఎస్టీ %-% సూపర్ సేవింగ్స్" కార్యక్రమం ఘనంగా నిర్వహించబడింది. ఈ కార్యక్రమంలో ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య , నియోజకవర్గ పరిశీలకులు బచ్చుల సుబ్రహ్మణ్యం బోస్, మున్సిపల్ చైర్ పర్సన్ మండవ కృష్ణకుమారి, సమన్వయ కమిటీ సభ్యులు మరియు కూటమి నేతలతో కలిసి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య గ్రామంలోని వ్యాపారస్తులను కలుసుకుని, సూపర్ జీఎస్టీ పథకానికి సంబంధించిన కరపత్రాలను అందజేశారు. వ్యాపారులకు అందుబాటులో ఉన్న పన్ను సౌకర్యాలు, ప్రభుత్వ ప్రోత్సాహకాలు,పారదర్శకమైన వ్యాపార విధానాల ప్రాముఖ్యతపై ఆమె అవగాహన కల్పించారు. సామాన్య వ్యాపార వర్గానికి మేలు చేకూర్చేందుకు ప్రభుత్వం తీసుకొస్తున్న పథకాలు వ్యాపార రంగానికి ఊపిరి పోస్తాయని, కూటమి ప్రభుత్వం ఎల్లప్పుడూ ప్రజలతో పాటు వ్యాపార వర్గాల అభివృద్ధికి కట్టుబడి ఉందని ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య పేర్కొన్నారు.

## తగ్గిన జీఎస్టీ 2.0 సంస్కరణల పై 10 11 తేదీ లలో అవగాహన



సూళ్లూరుపేట ఎల్లో సింగం జిఎస్ టి అసిస్టెంట్ కమిషనర్ సుబ్బారావు ఒక ప్రకటనలో మాట్లాడుతూ సూళ్లూరుపేట సత్యసాయి కళ్యాణ మండపం నందు10,11వ తేదీలలో సూపర్ జీఎస్టీ సూపర్ సేవింగ్స్జీఎస్టీ 2.0 పై సూళ్లూరుపేట సత్య సాయి కళ్యాణమండపం లో అవగాహన కార్యక్రమం జరగనున్నట్లు తెలియజేశారు. భారతదేశ వ్యాప్తంగా తగ్గిన జీఎస్టీ రేట్లపై సూళ్లూరుపేట సత్యసాయి కళ్యాణ మండపం నందు10,11వ తేదీలలో సూపర్ జీఎస్టీ సూపర్ సేవింగ్స్ పై వినియోగదారుల అవగాహన కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు అసిస్టెంట్ కమిషనర్ (జిఎస్టి) టి సుబ్బారావు తెలిపారు. తగ్గిన జీఎస్టీ పై వినియోగదారుల అవగాహన కార్యక్రమానికి స్థానిక సూళ్లూరుపేట నియోజకవర్గం శాసన సభ్యురాలు డాక్టర్ నెలవల విజయశ్రీ పాల్గొంటారని తెలిపారు. సూళ్లూరుపేట పరిసర ప్రాంతాలలోని ప్రజలు పై కార్యక్రమంలో పాల్గొని తగ్గిన జీఎస్టీ రేట్లపై అవగాహన కలిగి ఉండాలని తెలిపారు. కనుక ప్రతి ఒక్క పౌరుడు పై విద్యాలయ పట్ల అవగాహన కలిగి ఉండాలికనుక ప్రతిఒక్కరు పై కార్యక్రమంలో పాల్గొని సరైన సమాచారం పొంది తగ్గిన జి ఎస్ టి పై అవగాహన కలిగి ఉండాలి అని ఆయన తెలియజేశారు.

## బోధ నేతరా కార్యక్రమాలు ఉపాధ్యాయులు బహిష్కరణ



హొళగుంద ఎల్లో సింగం న్యూస్ ఫ్యాప్టో (ఆంధ్ర ప్రదేశ్ ఉపాధ్యాయుల సంఘాల సమాఖ్య), 2025 అక్టోబర్ 10వ తేదీ నుండి బోధ నేతర పనులు మరియు విద్యా శక్తి కార్యక్రమమును బహిష్కరించుటకు హొళగుంద మండల ఉపాధ్యాయులు. మండల విద్యాశాఖ అధికారి 2 కబీర్ సాబ్, స్థానిక ఎమ్మార్సీ కార్యాలయం నందు మెమోరండం ఇవ్వడం జరిగింది. ఈ సందర్భంగా గురువారం రాష్ట్ర, జిల్లా, ఫ్యాప్టో ఉపాధ్యాయులు బోధనేతర కార్యక్రమాలు, ఉపాధ్యాయులను బోధన నుండి దూరం చేస్తున్నాయని సీనియర్ నాయకులు ఎస్. పోతరాజు,జి.దొడ్డ బసప్ప, తెలిపారు. బోధ నేతర పనులు బహిష్కరించుటకు మండల ఉపాధ్యాయులకు పిలుపునివ్వడం జరిగిందన్నారు ఉపాధ్యాయుల హాజరు, విద్యార్థుల హాజరు, మధ్యాహ్న భోజన పథకము, సంబంధించిన పనులు మాత్రమే ఉపాధ్యాయులు చేపడతారని, మూల్యాంకానికి సంబంధించి పరీక్షల నిర్వహణ తప్ప ఏ ఇతర బోధ నేతర పనులు మరియు అనవసరమైన గూగుల్ షీట్స్, విద్యాశక్తి, జీఎస్టీ 2.0, సీజనల్ ప్రచార కార్యక్రమాలు, ఉపాధ్యాయుల ఆటల పోటీలు, మొదలైనవన్నీ బహిష్కరించుటకు సంఘ నాయకులు పిలుపు ఇవ్వడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు లాలు స్వామి, డి.పాండురంగ మౌలాలి, వై.వెంకటేష్, ప్రభాకర్,ఎం.ధనుంజయ, ఎన్.ఈరన్న, బి.టి.ఖలందర్, జె.శేఖర్అప్ప, బి.గాదిలింగప్ప, కార్యక్రమంలో పాల్గొన్నారు.

## రైతులకు నీరును సక్రమంగా అందించండి



హొళగుంద ఎల్లో సింగ న్యూస్ ఖరీఫ్ సీజన్లో రైతులకు సక్రమంగా నీరు అందించాలని తుంగభద్ర ప్రాజెక్ట్ డిఈ షఫీ ఉల్లా అన్నారు ఈ సందర్భంగా గురువారం డిపి 56, 57 నీ డి ఈ షఫీఉల్లా ఏ ఈ ఈశ్వర్ తో కలిసి ఎల్ఎల్సి కలువ డీపీలపై పరిశీలించారు అనంతరం వారు మాట్లాడుతూ తుంగభద్రలో నీళ్లు పుష్కలంగా ఉన్నాయని రైతులు ఆధారపడకుండా కర్రీస్ మొత్తం సీజన్లో నీటి విడుదల సక్రమంగా జరిపి ఇబ్బంది తలెత్తకుండా చూస్తామని వారు తెలిపారు డిపి లకు నీటి విడుదల జాప్యం చేయరాదని సిబ్బందికి సూచించారు రైతులు నీటిని వృధా చేయకుండా వాడుకోవాలని సూచించారు

## మరిన్ని ప్రశంసలు,అవార్డులు పొందాలి

### కారుణ్య ఫౌండేషన్ చైర్మన్ జె సి రాజు



బొబ్బిలి బ్యూరో ఎల్లో సింగం ప్రతినిధి:- ఈ నెల 6 వ తేదీన జిల్లా కేంద్రంలో నిర్వహించిన స్వచ్ఛత అవార్డుల కార్య క్రమంలో జిల్లాలో ఉత్తమ ప్రభుత్వ కార్యాలయంగా, బొబ్బిలి ఉప ఖజానా కార్యాలయం ఎంపికైన నేపథ్యంలో రా ష్ట్ర మంత్రులు హోమ్ మంత్రి అనిత, కొండపల్లి శ్రీనివాసరావు , జిల్లా కలెక్టర్ చేతుల మీదగా ప్రశంసాపత్రం, అభినం దన జ్ఞాపికను అందుకున్న సందర్భంగా బొబ్బిలి ఉపఖజానాధికారి పి వి పద్మ నాభం ను గురువారం తన కార్యాలయంలో ఘనంగా సత్కరించిన కారుణ్య ఫౌండేషన్ సంస్థ చైర్మన్ జె సి రాజు సభ్యులు జి సిహెచ్ జి శర్మ, కె రామకృష్ణ,ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రజలకు, ఉద్యోగులకు ఉన్నతమైన సేవలు అందిస్తూ రాష్ట్ర స్థాయిలో మరిన్ని ప్రశంసలు ,అవార్డులు పొందాలని అభిలాషించారు.

# సూపర్ జియస్టి సూపర్ సెవింగ్స్ అవగాహన

## ప్రోగ్రాం నిర్వహించిన హాస్పిటల్ చైర్మన్

### ముఖ్య అతిధిగా నందిగామ మున్సిపల్ కమిషనర్




నందిగామ ఎల్లో సింగం

నందిగామ ఏరియా హాస్పిటల్ నందు జియస్టి 2.0 అవగాహన ర్యాలీ నిర్వహించిన హాస్పిటల్ డెవలప్మెంట్ కమిటీ చైర్మన్ వేపూరి నాగేశ్వరావు , సూపరింటెండెంట్కె.వి.యస్సత్యనారాయణ ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా నందిగామ మున్సిపల్ కమిషనర్ జి. లోవరాజు పాల్గొని ప్రజలకు వైద్యరంగంలో ఆర్థికపరంగా ఎన్నో మార్పులు వచ్చాయని అనేక రోగాలకు సంబంధించినటువంటి మందులను మెడికల్ ఎక్విప్మెంట్లను జిఎస్టి ద్వారా చాలా తక్కువ రేటుకు తీసుకువచ్చారని మెడికల్ ఎక్విప్మెంట్లను జిఎస్టి ద్వారా చాలా తక్కువ రేటుకు తీసుకువచ్చారని వీటిని ప్రజలు పూర్తిగా వాడుకోవాలని తెలియజేశారు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు దేశవ్యాప్తంగాజిఎస్టి2.0లో తెచ్చినటువంటి ధరల స్లాబులను ప్రజలకు మరియు రోగులకు తెలియపరచడం కోసం హాస్పటల్ నుండి గాంధీ సెంటర్ వరకు అవగాహన ర్యాలీ నిర్వహించడం జరిగినదిఈ కార్యక్రమంలో హాస్పటల్ డెవలప్మెంట్ కమిటీ చైర్మన్ వేపూరి నాగేశ్వరావు మాట్లాడుతూ దేశవ్యాప్తంగా రోగులకు ఉచిత వైద్యాన్ని అందించాలి అనుకునేటువంటి కూటమి ప్రభుత్వం దృష్టిలో ఉంచుకొని ప్రజలకు అందుబాటులో ఉండే విధంగా అనేక రకాల మందులు మెడికల్ ఎక్విప్మెంట్స్ పై 18 శాతం నుండి 5% మరియు 0% కు మార్చడం ద్వారా రోగులకు ఆర్థికంగా ఎంతో వేసులుబాటు కల్పించినట్లు తెలియజేశారుసూపరింటెండెంట్ కె వి ఎస్ సత్యనారాయణమాట్లాడుతూ ప్రజలందరూ కూడా జిఎస్టి 2.0 ను పూర్తిగా సద్వినియోగం చేసుకోగలరని అది ప్రజల యొక్క హక్కు అని దీనివలన వారి యొక్క ఆర్థిక స్థితిగతులు మెరుగుపడతాయని తెలియజేశారుపీడియాట్రిక్ డాక్టర్ లిడి. వెంకటేశ్వరావు మాట్లాడుతూ కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు తీసుకొచ్చినటువంటి వైద్య రంగంలోమందులపైనమెడికల్ ఎక్విప్మెంట్ పైన ఇది భారీ మార్పులని,వీటిని ప్రజలు పూర్తిగా సద్వినియోగం చేసుకోవాలని మారిన ధరల మీద ప్రజలు పూర్తి అవగాహన తెచ్చుకోవాలని వారికి తెలియజేయాలని ర్యాలీ నిర్వహించామని తెలియజేశారు జీఎస్టీ 2.0 అవగాహన ర్యాలీలో హాస్పటల్ సిబ్బందితోపాటు ప్రజల కూడా పెద్ద ఎత్తున పాల్గొని ర్యాలీని విజయవంతం చేయడం ద్వారా ప్రజలలో అవగాహన భారీ ఎత్తున కల్పించినట్టు దీని వలన ప్రజలు ఆర్థికంగా ముందుకు సాగుతారని హాస్పిటల్ డెవలప్మెంట్ కమిటీ చైర్మన్ వేపూరి నాగేశ్వరావు తెలియజేయడం జరిగినది

# ఏరియా హాస్పిటల్ లో పమ్స్ మా ప్రోగ్రామ్

## పమ్స్ మా ప్రోగ్రామ్ లో పాల్గొన్న ఏరియా హాస్పిటల్ చైర్మన్





నందిగామ ఎల్లో సింగం

ఏరియా హాస్పిటల్ నందిగామ నందు పమ్స్ మా ప్రోగ్రామ్ సందర్భంగా గర్భిణీ స్త్రీలకు భోజనం ఏర్పాటు చేసినటువంటి అంబారు పేట ఆశ్రమం సభ్యులు ఏరియా హాస్పిటల్ చైర్మన్ వేపూరి నాగేశ్వరావు ప్రతి నెల 9వ తారీకు గర్భిణీ స్త్రీలకు పౌష్టికాహారం అందించే కార్యక్రమం ద్వారా అంబారుపేట బోధానంద ఆశ్రమం వారు ఈ నెల కూడా ఉచిత ఆహార పంపిణీ ఏర్పాటు చేయడం జరిగినది చైర్మన్ వేపూరి నాగేశ్వరావు దగ్గరుండి పర్యవేక్షణ నిర్వహించడం జరిగినది ప్రతి నెల నిర్వహించే ఈ కార్యక్రమం ద్వారా ఈనెల కూడా 50 మందికి పైగా గర్భిణీ స్త్రీలకు భోజన ఏర్పాటు చేయటం జరిగినది ఈ కార్యక్రమంలో హాస్పిటల్ సూపరింటెండెంట్ కె.వి.యస్ సత్యనారాయణ చైర్మన్ వేపూరి నాగేశ్వరావు గైనకాలజిస్ట్ డా. సీతారావమ్మ హెడ్ నర్స్ నిర్మల మరియు హాస్పటల్ సిబ్బంది పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయడం జరిగినది



విజయనగరం ఎల్లో సింగం న్యూస్

చిత్తూరు జిల్లాలోని వెదురుకుప్పం మండలం, దేవళంపేటలో వైసిపి కి చెందిన వారు అంబేద్కర్ విగ్రహానికి నిప్పు అంటించడాన్ని నిరసిస్తూ రాజాం శాసనసభ్యులు శ్రీ కోండ్రు మురళీ మోహన్ , విజయనగరం శాసనసభ్యురాలు పూసపాటి అదితి విజయలక్ష్మి గజపతి రాజు మరియు ఎస్సీ సెల్ నాయకుల ఆధ్వర్యంలో విజయనగరం బాలాజీ జంక్షన్ లో గల అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు, అనంతరం భారత రాజ్యాంగ నిర్మాత అంబెడ్కర్ గారిని అవమానిస్తూ వైసిపి వారు చేసిన చర్యలను ఖండిస్తూ నిరసన తెలపడం జరిగింది.

# డిపిఓ రాంబాబును మర్యాదపూర్వకంగా కలిసిన జిల్లా అధ్యక్షులు రత్నకుమార్

## అక్రమ నిర్మాణాలపై డిపిఓ కు వినతి పత్రం అందజేసిన జిల్లా ప్రెస్ క్లబ్.సింగం



భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఎల్లో సింగం

కొత్తగూడెం :భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కొత్తగూడెం ఐ డి ఓ సి కార్యాలయంలో నూతన జిల్లా పంచాయతీ అధికారి రాంబాబు ను మర్యాదపూర్వకంగా కలుసుకున్న భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రెస్ క్లబ్ వెల్ఫేర్ ట్రస్ట్ అధ్యక్షులు రత్నకుమార్. ఈ సందర్భంగా జిల్లా ప్రెస్ క్లబ్ ఆధ్వర్యంలో శాలువాతో ఘనంగా డిపిఓ రాంబాబును సత్కరించారు. ఈ సందర్భంగా పంచాయతీ అధికారి రాంబాబు మాట్లాడుతూ మీడియా ప్రజలకు ప్రభుత్వానికి వారధిగా పనిచేస్తూ ప్రజల సమస్యలను అధికారుల దృష్టికి తేవడంలో ఎంతో కీలక పాత్ర పోషిస్తుందని అన్నారు లక్ష్మీదేవి పల్లి అన్నపురెడ్డిపల్లి ములకలపల్లి తదితర మండలాల్లో గిరిజన చట్టాలను తుంగలో తొక్కుతూ గిరిజనేతరులు నిర్మిస్తున్న అక్రమ నిర్మాణాల ను నిలుపుదల చేయాలని గిరిజన చట్టాలను అతిక్రమిస్తున్న వారిపై చర్యలు తీసుకోవాలని కోరుతూ జిల్లా ప్రెస్ క్లబ్ అధ్యక్షులు సభ్యులు అందజేశారు. సానుకూలంగా స్పందించిన డిపిఓ జిల్లా కలెక్టర్ దృష్టికి తీసుకువెళ్లి అక్రమంగా నిర్మిస్తున్న నిర్మాణాలపై తగు చర్యలు తీసుకుంటామని వారన్నారు. ఈ కార్యక్రమంలో డి ఎల్ పి ఓ లు సుధీర్ కుమార్ భద్రాచలం ప్రభాకర్ కొత్తగూడెం జిల్లా ప్రెస్ క్లబ్ సభ్యులు పాల్గొన్నారు.



విజయనగరం ఎల్లో సింగం

ఉత్తరాంధ్ర ఇలవేల్పు శ్రీ శ్రీ శ్రీ పైడితల్లి అమ్మవారి దేవాలయం విస్తరణ పనులకు ఈరోజు దేవస్థానం అనువంశిక ధర్మకర్త, గోవా రాష్ట్ర గవర్నర్ శ్రీ పూసపాటి అశోక్ గజపతి రాజు , ఆయన సతీమణి శ్రీమతి పూసపాటి సునీల గజపతి రాజు , శాసనసభ్యురాలు పూసపాటి అదితి విజయలక్ష్మి గజపతి రాజు శంకుస్థాపన చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో పార్లమెంట్ సభ్యులు శ్రీ కలిశెట్టి అప్పలనాయుడు పాల్గొన్నారు.

# దేవి నవరాత్రుల పురస్కరించుకొని అన్నదాన కార్యక్రమం





భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఎల్లో సింగం

రామవరం మహా అన్నప్రసాద కార్యక్రమాలు మనలో ఐక్యతను, ప్రేమాభిమానాలను పెంపొందించడంలో దోహద పడతాయని. సింగరేణి ప్రాంతంలో కార్మికుల ఐక్యతకు ఇవి నిదర్శనాలని కొత్తగూడెం ఏరియా జనరల్ మేనేజర్ ఎం. శాలెం రాజు అన్నారు. దేవి నవరాత్రులపర్వదినాలను పురస్కరించుకొని సింగరేణి కొత్తగూడెం ఏరియా పరిధిలోని రుద్రంపూర్ ఎస్ అండ్ పిసి డిపార్ట్మెంట్ కార్యాలయంలో లో నెలవైవున్న శ్రీ కనకదుర్గమ్మ అమ్మవారి ఆలయం ప్రాంగణంలో ఘనంగా అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఆలయ కమిటీ ఆధ్వర్యంలో గురువారం ఉదయం మొదలైన ఈ కార్యక్రమంలో భక్తులు పెద్దఎత్తున పాల్గొన్నారు. అమ్మవారి కృపకు కృతజ్ఞతగా ప్రతి సంవత్సరం నవరాత్రులలో అన్నదానం నిర్వహించడం ఆనవాయితీగా ఉంటుందని నిర్వాహకులు తెలిపారు. భక్తులకు ప్రసాదంగా వడ్డించిన అన్నసమయాల్లో శుద్దత, నాణ్యతకు పెద్ద పీట వేశారు. భక్తులు అమ్మవారిని దర్శించుకొని పూజలు నిర్వహించి అనంతరం ప్రసాదం స్వీకరించారు. ఈ యొక్క కార్యక్రమంలో ఎస్ ఓటు జిఎం కోటి రెడ్డి , ఏరియా సెక్యూరిటీ ఆఫీసర్ . అభిలాష్, సివిల్ ఏజీఎం సిహెచ్ రామకృష్ణ,ఎఐటియుసి బ్రాంచి సెక్రటరీ గట్టయ్య జూనియర్ ఇన్స్పెక్టర్ టి. వెంకటేశ్వర్లు , సీనియర్ అసిస్టెంట్ మోహన్ రెడ్డి , జమేదర్ జయరాజు , కే కుమార్ , ఎఐటియుసి ఫిట్ సెక్రటరీ జితుకు రాంబాబు , ఏరియా ఇంటెలిజెన్స్ మల్లికార్జున్, జనార్ధన్, టెంపుల్ కమిటీ పిట్టల చంద్రమోహన్ సీతారాం , రమేష్ బాబు ,కోడి నవీన్ , విజయకుమార్ , లక్ష్మణ్ రావు , వాసిరెడ్డి సురేష్ , సురేష్ , ప్రైవేటు సూపర్వైజర్ సుంకరి శ్రీనివాస్ , గుళ్ళ ఈశ్వరరావు , ప్రైవేట్ గార్డ్సటి కిరణ్ , బానోత్ కృష్ణ , బానోత్ రవి , చిలక నాగేష్ , ఆర్ మురళి , ఏరియా అధికారులు, యూనియన్ నాయకులు పాల్గొన్నారు.

# విలేకరుల సమావేశం ఎంపీ వద్దిరాజు ప్రముఖులు

## మాజీ మంత్రులు గంగుల, శ్రీనివాస్ గౌడ్,ఎమ్మెల్సీ దాసోజు



ఖమ్మం జిల్లా ఎల్లో సింగం

ఖమ్మం.బీసీ రిజర్వేషన్స్ పెంపుదల జీవోను హైకోర్టు కొట్టివేయడం తీవ్ర విచారకరం, దురదృష్టకరమని బీఆర్ఎస్ పార్లమెంటరీ పార్టీ డిప్యూటీ లీడర్, రాజ్యసభ సభ్యులు వద్దిరాజు రవిచంద్ర వ్యాఖ్యానించారు. చట్టసభలతో పాటుగా విద్యా,ఉద్యోగ రంగాలలో బీసీలకు 42% రిజర్వేషన్స్ అమలు జరగాలంటే పార్లమెంటులో చట్టం చేసి రాజ్యాంగంలోని 9వ షెడ్యూల్ నందు పొందుపర్చిన తర్వాతే సాధ్యపడుతుందని బీఆర్ఎస్ మొదటి నుంచి కూడా చెబుతున్నదన్నారు. అయినప్పటికీ రేవంత్ రెడ్డి సర్కార్ అసెంబ్లీలో బిల్లులు ప్రవేశపెట్టిన సందర్భాలలో మద్దతివ్వడం జరిగిందన్నారు. ఎంపీ రవిచంద్ర మాజీ మంత్రులు గంగుల కమలాకర్,వీ.శ్రీనివాస్ గౌడ్,ఎమ్మెల్సీ డాక్టర్ దాసోజు శ్రవణ్ కుమార్ తదితర ప్రముఖులతో కలిసి గురువారం సాయంత్రం హైదరాబాద్ తెలంగాణ భవన్ లో విలేకరులతో మాట్లాడారు. ఈ సందర్భంగా ఆయన "ఆపరేషన్ సక్సెస్,పేషంట్ డెడ్" అనే చందంగా కాంగ్రెస్ వ్యవహారం ఉందన్నారు.అసెంబ్లీ ఎన్నికలలో ఎలాగైనా బీసీల ఓట్లు కొల్లగొట్టి అధికారంలోకి రావాలనే కుట్ర,కాంక్షతోనే కాంగ్రెస్ నాయకులు కామారెడ్డి డిక్లరేషన్ ప్రకటించారని ఎంపీ రవిచంద్ర మండిపడ్డారు. కాంగ్రెస్ పార్టీ ప్రచారం కోసమే బీసీ అస్త్రాన్ని ప్రయోగించి ఉపయోగించుకున్నదని చెప్పారు.అమలు కాదని తెలిసి కూడా మోసపూరిత జీఓ తీసుకొచ్చి బీసీలను దగా చేశారని,ఆగం చేస్తున్నారని,బీసీల ఆగ్రహ జ్వాలలో కాంగ్రెస్ కూలిపోవడం ఖాయమని ఎంపీ రవిచంద్ర స్పష్టం చేశారు.కులగణన సందర్భంగా జనాభాను 25లక్షలు తక్కువ చేసి చూపి బీసీలను రేవంత్ రెడ్డి ప్రభుత్వం చంపేసిందని ఎంపీ వద్దిరాజు ఆవేదన వ్యక్తంచేశారు.బీసీలకు మంచి జరగాలనే ఉద్దేశం, చిత్తశుద్ధి కాంగ్రెస్, బీజేపీలకు ఉన్నట్టయితే పార్లమెంటులో చట్టం చేసి 9వ షెడ్యూల్ లో చేర్చడం రిజర్వేషన్స్ పెంపుదల సాధ్యమవుతుందని ఎంపీ రవిచంద్ర వివరించారు. కాంగ్రెస్ ప్రభుత్వంలో మంత్రివర్గ కూర్పుతో పాటు జరుగుతున్న అన్యాయాలను బీసీలు ఎప్పటికప్పుడు గమనిస్తున్నారని, కాంగ్రెస్ ప్రభుత్వంలో మంత్రివర్గ కూర్పుతో పాటు జరుగుతున్న అన్యాయాలను బీసీలు ఎప్పటికప్పుడు గమనిస్తున్నారని,తగిన రీతిలో బుద్ధి చెబుతారని ఎంపీ రవిచంద్ర హెచ్చరించారు.ఢిల్లీలో చేయాల్సింది ఇక్కడ చేయి మసిబూసి మారేడు కాయ చేయడం తగదన్నారు.పార్లమెంట్ సమావేశాలలో "ఓట్ చోర్"పై నెల రోజుల పాటు విలువైన సమయాన్ని వృధా చేశారని,కనీస ప్రస్తావన కూడా తేలేదని, వాయిదా తీర్మానాన్ని ప్రవేశపెట్టలేదని ఎంపీ రవిచంద్ర కాంగ్రెస్ బీసీల వ్యతిరేక వైఖరిని ఎంపీ రవిచంద్ర గుర్తు చేశారు.కాంగ్రెస్ పార్టీకి 100మంది,అది నాయకత్వం వహిస్తున్న ఇండియా కూటమికి 300 మందికిపైగా ఎంపీలు ఉన్నారని, రేవంత్ రెడ్డి అఖిలపక్షాన్ని తీసుకుపోయి ప్రధాని నరేంద్రమోడీపై వత్తిడి పెంచడం ద్వారా పార్లమెంటులో బిల్లు ప్రవేశపెడితే బీఆర్ఎస్ సంపూర్ణ మద్దతునిస్తుందని, సునాయాసంగా పాస్ అవుతదని వివరించారు.బీసీ బిడ్డలంతా ఏకతాటిపైకి వస్తున్నారని, తమకు జరుగుతున్న అన్యాయాలపై తిరుగుబాటు తప్పదని ఎంపీ వద్దిరాజు చెప్పారు.ఈ సమావేశంలో బీఆర్ఎస్ నాయకులు శుభప్రద పటేల్, కురవ విజయ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# నియోజకవర్గ సమగ్ర అభివృద్ధికి ప్రత్యేక శ్రద్ధ

## ఎమ్మెల్యే విజయ్ చంద్ర



బొబ్బిలి బ్యూరో ఎల్లో సింగం ప్రతినిధి:-

పార్వతీపురం నియోజకవర్గం సమగ్ర అభివృద్ధికి ప్రత్యేక శ్రద్ధ చూపుతున్నట్లు ఎమ్మెల్యే విజయ్ చంద్ర తెలిపారు. పార్వతీపురం పట్టణంలోని శుభమస్తు కల్యాణ మండపంలో గురువారం రాత్రి విలేకరులతో ఆయన మాట్లాడారు. నియోజకవర్గంలోని ప్రధాన సమస్యల పరిష్కారానికి తొలి ప్రాధాన్యత ఇస్తున్నట్లు పేర్కొన్నారు. విద్య, వైద్యం, రహదారులు, తాగునీరు, క్రీడ మైదానం డెవలప్మెంట్ తదితర అంశాలపై ప్రత్యేక దృష్టి సారించినట్లు తెలియజేశారు. కూ టమి ప్రభుత్వం ప్రతి ఒక్కరూ తమ సొంత కాళ్లపై నిలబడేలా పరిశ్రమల స్థాపన, ఔత్సాహిక పారిశ్రామికవేత్తల తయారు, సంఘాలకు ఆర్థిక పరిపుష్టి తదితరాంశాలకు ప్రాధానిధిస్తుందని నియోజకవర్గంలోనూ వాటి ఫలాలు అందేలా ప్రభుత్వం సహకారంతో అడుగులు వేస్తున్నామన్నారు. జిల్లాకు విశ్వవిద్యాలయం అవసరాన్ని మంత్రి లోకేష్ దృష్టికి తీసుకు వెళ్లడం జరిగింద ని ఎమ్మెల్యే బోనెల విజయ్ చంద్ర తెలి పారు. అందుకు తగ్గ విధంగా విద్యార్థు లు సంఖ్య ఇతర అంశాలు ఉండాల్సిన అవసరం ఉందని మంత్రి కి వివరించిన ట్లు ఎమ్మెల్యే బోనెల విజయ్ చంద్ర చెప్పారు. గ్రామీణ, అంతర్ జిల్లా రహదారుల అభివృద్ధికి ప్రత్యక్షత చూపుతున్నామని ఎక్కడెక్కడ అభివృద్ధి చేయాలో ప్రణాళికలు సంబంధిత మినిస్టర్, ఉన్నత అధికారుల దృష్టికి తీసుకు వెళ్లడం జరిగిందని వివరించారు. జిల్లా కేంద్రంలో వైద్యాభివృద్ధికి ప్రభుత్వ సహకారంతో కృషి చేస్తున్నట్లు తెలియజేశారు డంపింగ్ యార్డ్ మార్పు చేసి తీరుతామని, ఎన్నికల్లో ఇచ్చిన హామీలతో పాటు నియోజకవర్గ సమగ్ర అభివృద్ధికి ఏమేం చేయాలో ఆలోచించేసినట్లు తెలియజేశారు. అన్నింటినీ దశలవారీగా అమలయ్యేలా ప్రభుత్వ పెద్ద సహకారంతో ముందుకు వెళ్తున్నామన్నారు. పట్నంలో ఇప్పటికే పలువురు వ్యాపార ప్రముఖులను కలిసినట్లు ఎమ్మెల్యే తెలిపారు. ఔత్సాహిక పారిశ్రామిక వ్యాప్తంగా తయారుచేసి నియోజకవర్గం లో యువతకు ఉద్యోగ అవకాశాలు ఉండేలా తన వంతు కృషి చేస్తున్నట్లు తెలిపారు. నియోజవర్గ ప్రజలు, పెద్దలు అన్ని వర్గాల ఆశీస్సులతో ప్రభుత్వ సహకారంతో నియోజకవర్గం అభివృద్ధి అజెండాగాముందుకు వెళ్తున్నామన్నా రు.





కుప్పం ఎల్లోసింగం

కుప్పం ఉద్యాన శాఖ మరియు SEED AP ద్వారా పాలిహౌస్ సాగుపై కుప్పం నియోజకవర్గ రైతులకు శిక్షణ కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగింది,ఈకార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ %ా%కుప్పం నియోజకవర్గ సమన్వయ కమిటీ చైర్మన్, ప్రభుత్వ విప్ ఎమ్మెల్సీ డాక్టర్ కంచర్ల శ్రీకాంత్ గారు, కుప్పం నియోజకవర్గం ఇంచార్జ్.. APSRTC ఉపాధ్యక్షులు శ్రీ పి ఎస్ మునిరత్నం గారు,చిత్తూరు జిల్లా కలెక్టర్ గారు, కడ పీడీ గారు, %ూవీజ% చైర్మన్ జిఎం రాజు గారు, మరియు కుప్పం నియోజకవర్గ రైతులు పాల్గొనడం జరిగింది.

# సమన్వయ కమిటీ సమావేశంలో ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య





నందిగామ ఎల్లో సింగం

నందిగామ పట్టణం కాకాని నగర్‌లో ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ విప్,ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య వారి కార్యాలయంలో సమన్వయ కమిటీ సభ్యులతో విస్తృత సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా చిత్తూరు జిల్లా దేవళంపేటలో భారత రాజ్యాంగ నిర్మాత, మహానుభావుడు డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ విగ్రహానికి జరిగిన అవమానాన్ని తీవ్రంగా ఖండిస్తూ సభ ఏకగ్రీవంగా తీర్మానం చేసింది. రాజ్యాంగ పితామహుడినిఅవమానించే ప్రయత్నాలను సమాజం ఏకగ్రీవంగా ఎదుర్కోవాలని శ్రీమతి తంగిరాల సౌమ్య పిలుపునిచ్చారు. సమావేశంలో రాబోయే స్థానిక పంచాయతీ మున్సిపల్ ఎన్నికలకు పార్టీ శ్రేణులు సంసిద్ధంగా ఉండాలని తీర్మానించబడింది. పార్టీ బలోపేతం దిశగా గ్రామస్థాయి నాయకులు, పార్టీ బలోపేతం దిశగా గ్రామస్థాయి నాయకులు, కార్యకర్తలు చురుకుగా పనిచేయాలని సూచించారు. అలాగే, ఎన్ఆర్ఈజీఎస్ బిల్లులను వెంటనే విడుదల చేయాలని, కేంద్ర ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్లాలని తీర్మానించడం జరిగినది. సూపర్ జీఎస్టీ – సూపర్ సేవింగ్స్ వంటి ఆర్థికపరమైన సదుపాయాలను వ్యాపార రంగాలలో మరియు ప్రజల్లోకి విస్తృతంగా తీసుకెళ్లే కార్యక్రమాలనుచేపట్టాలనితీర్మానించబడిం ది.ఆర్ & బి రోడ్ల నిర్మాణం కొరకు ఇప్పటికే ప్రభుత్వం నిధులు మంజూరు చేసినందుకు రాష్ట్ర ప్రభుత్వానికి ధన్యవాదాలు తెలుపుతూ, తదుపరి రోడ్ల పనులకు డిపిఆర్లు (డీ.పీ.ఆర్ ఎస్) సిద్ధం చేయాలని నిర్ణయించారు. ఇంకా, 2014-19 మధ్య నిర్మాణమైన పక్కా గృహాలకు బిల్లులు విడుదల చేయాలని, లబ్ధిదారుల సమస్యలు త్వరగా పరిష్కరించాలని తీర్మానం చేయడం జరిగినది. అలాగే, చందర్లపాడు మండలం గుడిమెట్ల గ్రామానికి గుడిమెట్ల-త్రీ స్కీము (త్రీ స్కీం) మంజూరు చేయాలనే తీర్మానం కూడా సభలో ఆమోదం పొందింది. ఈ సమావేశంలో నియోజకవర్గ పరిశీలకులు బచ్చుల సుబ్రహ్మణ్యం (బోస్), సమన్వయ కమిటీ సభ్యులు, వివిధ హోదాల చైర్మన్లు తదితరులు పాల్గొన్నారు.

# అంబేద్కర్ విగ్రహాన్ని రాజకీయం చేయడాన్ని తీవ్రంగా ఖండించిన ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య

## వైసీపీ పచ్చి అవకాశవాద రాజకీయాలకు స్వస్తి పలకాలి - తక్షణమే జాతికి క్షమాపణ చెప్పాలి





నందిగామ ఎల్లో సింగం రిపోర్టార్

మున్సిపల్ పరిధిలోని అనాసాగరం గ్రామంలో ఉన్న అంబేద్కర్ విగ్రహానికి పాలాభిషేకం చేసిన అనంతరం ఆమె మాట్లాడుతూ, దేశమంతా తలదించుకునేలా చేసిన ఈ దారుణమైన రాజకీయ కుట్రపై ఆగ్రహం వ్యక్తం చేశారు.'చిత్తూరు జిల్లా దేవళంపేటలో జరిగిన అంబేద్కర్ విగ్రహం దగ్ధం ఘటనపై వైసీపీ రాష్ట్రవ్యాప్తంగా చేసిన దుష్ప్రచారం అత్యంత హేయమైన చర్య. వాస్తవానికి, అంబేద్కర్ విగ్రహం పక్కన ఉన్న పూరిపాకకు ప్రమాదవశాత్తు నిప్పంటుకొని ఆ మంటలు విగ్రహానికి వ్యాపించాయి. ఈ విషయం పూర్తిగా తెలిసి కూడా, వైసీపీ నాయకుడైన ఆ గ్రామ సర్పంచ్ గోవిందయ్య కావాలనే దురుద్దేశంతో ఆ నిప్పును విగ్రహానికి పూర్తిగా పెట్టి, తెలుగుదేశం పార్టీ నాయకులే ఈ దారుణానికి పాల్పడ్డారని రాష్ట్రమంతా నిందలు వేశారు. రాజ్యాంగ నిర్మాత విగ్రహాన్ని తమ వ్యక్తిగత ప్రయోజనాల కోసం దెబ్బతీసి, ఆ నిందను ప్రతిపక్షంపై వేయాలని చూసిన గోవిందయ్య దారుణాన్ని వైసీపీ నాయకత్వం రాష్ట్రమంతా వాడుకోవాలని చూసింది," అని సౌమ్య ధ్వజమెత్తారు. తంగిరాల సౌమ్య మాట్లాడుతూ, తమ స్వార్థ రాజకీయ ప్రయోజనాల కోసం దేశ నేత, రాజ్యాంగ నిర్మాత అయిన డా. బి.ఆర్. అంబేద్కర్ విగ్రహ గౌరవాన్ని, ఆయన ఆశయాలను పదేపదే అవమానానికి గురిచేయడం దురదృష్టకరమని అన్నారు. వైసీపీ నాయకుల పచ్చి అవకాశవాదానికి ఇది పరాకాష్ట అని విమర్శించారు."వైసీపీ నాయకులు తక్షణమే ఈ చౌకబారు రాజకీయాల్ని మానుకోవాలి. తమ పార్టీ నాయకుడు చేసిన కుట్రను కూడా తమకు అనుకూలంగా మార్చుకోవాలని చూసినందుకు జాతికి క్షమాపణ చెప్పాలి. అంబేద్కర్ ఆశయాలకు, రాజ్యాంగ స్ఫూర్తికి తెలుగుదేశం పార్టీ నిరంతరం కట్టుబడి ఉంటుంది," అని ఆమె స్పష్టం చేశారు తంగిరాల సౌమ్య అంబేద్కర్ విగ్రహానికి నివాళులర్పించి, పాలాభిషేకం చేయడం ద్వారా, ఈ రాజకీయాలకతీతంగా ఆయన ఆశయాలను గౌరవించాల్సిన బాధ్యతను తెలుగుదేశం పార్టీ చాటుకుంది. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ పరిశీలకులు బచ్చుల సుబ్రహ్మణ్యం బోస్, మున్సిపల్ చైర్ పర్సన్ మండవ కృష్ణ కుమారి, ఎస్సీ సెల్ నేతలు,సమన్వయ కమిటీ సభ్యులు, కూటమి నేతలు స్థానిక ప్రజానీకం పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# సొంత నిధులతో రోడ్డుకు గ్రావెల్





హొళగుంద ఎల్లో సింగం న్యూస్

మండల పరిధిలోని హెబ్బన్నూరు కొట్టాల హొళగుంద రహదారిలో తుంగభద్ర ప్రాజెక్టు ఎల్ఐసి డిస్ట్రిబ్యూటరీ కమిటీ చైర్మన్ మిక్కిలిని వెంకట శివప్రసాద్ ఆదేశాలతో టిడిపి యువ నాయకుడు నిఖిల్ మిక్కిలినేని కిరణ్ కుమార్ ఆధ్వర్యంలో సొంత నిధులతో గ్రావెల్ వేయడం జరిగిందని వారు తెలిపారు ఈ సందర్భంగా గురువారం వారు మాట్లాడుతూ వర్షానికి రోడ్డు అద్వానంగా మారి ప్రజల రాకపోకలకు అంతరాయం కలిగిందని స్పందించిన యువ నాయకుడు కిరణ్ సొంత ఖర్చులతో రోడ్డుకు గ్రావెల్ వేసి ట్రాక్టర్ ద్వారా చదలు చేసినందుకు ప్రజలు అభినందనలు తెలిపారు. ప్రజలు పడేకష్టాలను చూసి సొంత ఖర్చులతో రోడ్డుకు గ్రావెల్ వేశానని అన్నారు. ఈ కార్యక్రమంలో టిడిపి సీనియర్ నాయకులు మిక్కిలినేని సుబ్బారావు, మిక్కిలి లేని రమేష్, మిక్కిలినేని లేని విజయభాస్కర్ రావు, శాలి మహబూబ్ బాషా, మిక్కిలి లేని శ్రీనివాసరావు, కురువ మల్లికార్జున పాల్గొన్నారు కొడాలి వేణుగోపాలరావు, విజయ్ పాల్గొన్నారు



వెదురు కుప్పం మండలం దేవళంపేటలో అంబేద్కర్ విగ్రహానికి నిప్పు పెట్టిన దుండగల చర్యను ఖండిస్తూ బాపట్ల జిల్లా బాపట్ల నియోజకవర్గం పరిధిలో ని డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహం వద్ద ఏర్పాటు చేసిన నిరసన కార్యక్రమంలో పాల్గొని తమ నిరసన వ్యక్తం చేసి,నివాళులర్పిస్తున్న బాపట్ల తెలుగుదేశం పార్టీ నాయకులు ఎంపీ టి కృష్ణ ప్రసాద్ సలగల రాజశేఖర్ బాబు పల్లం సరోజిని జీవన్ జిల్లా ఎస్సీసెల అధ్యక్షుడు సురేష్ ఆంధ్రయ ఝాన్సీరాణి శ్యామ్ సుందర్ బడుగు నాగేశ్వరరావు జీవన్ ఎలమంద రాణి నాగభూషణ కుమారి యోనా తదితరులు పాల్గొన్నారు

# రబీ ప్రణాళిక జిల్లా సమీక్షా సమావేశం

బొబ్బిలి బ్యూరో ఎల్లో సింగం ప్రతినిధి:-

పార్వతీపురం మన్యం జిల్లా ప్రకృతి వ్యవసాయ కార్యాలయంలో రీజనల్ టెమోటిక్ లీడ్ కె.ప్రకాష్ రబీ ప్రణాళిక ప్రకృతి వ్యవసాయ సిబ్బందితో గురువా రం సమీక్ష సమావేశం నిర్వహించారు. వరి పంట కోతకు వారం రోజులు ముం దుగా పెసలు, మినుము వేసే రైతులు వాటితో పాటు వర్షాధార భూములలో 365 రోజులు గ్రీన్ కవర్ గా ఉండడం కో సం కంది, తెల్లజొన్న, ఆముదం, చిక్కు డు,ఆవాలు, గోంగూర,ముల్లంగి వేసుకో వాలని అన్నారు. పెసలు,మినుము పం ట పూర్తి అయిన తర్వాత భూమికి నేరు గా ఎండ తగలకుండా కంది,ఆముదం, తెల్లజొన్న,చిక్కుడు భూమిని కప్పి ఉం చుతాయని,అందువలన సూర్యకాంతి నేరుగా భూమి మీద పడకుండా తేమ గా ఉంటుందని తెలిపారు. అలాగే ప్రతి రైతు 365 రోజులు భూమి పైన ఏదో ఒ క పంట వెయ్యాలని,దీనివలన సూక్ష్మ జీవులు అభివృద్ధి చెందుతాయని చె నా ప్పారు. పండ్ల తోటలలో మినుము, ఉలవ, బొబ్బర్లు, తీగజాతి మొక్కలు వేసుకుంటే అదనపు



ఆదాయం వస్తుం దని అన్నారు. ఈ కార్యక్రమంలో రీజన ల్ టెక్నికల్ అధికారి జి.హేమసుందర్, ప్రకృతి వ్యవసాయ జిల్లా ప్రబంధకులు ఎమ్.శ్రావణ్ కుమార్ నాయుడు,ప్రకృతి వ్యవసాయ సిబ్బంది పాల్గొన్నారు..

YELLOW SINGAM (VEERAMACHINENI BROADCASTING PRIVATE LIMITED) CHIEF EDITOR: VEERAMACHINENI SURYA CHOWDARY ADDRESS :40-9-99, Ramakrupa complex, Sai Nagar, Benz Circle, Vijayawada, Andhrapradesh, Pin: 520010 CELL: 9949093032 Email: yellowsingamcbn@gmail.com Website: www.yellowsingam.in